THE ANDHRA PATRIKA - MADRAS

6 పేజీలు వెల 1 అణా.

భారత జాతీయ కాంగ్రెసు భవ్యచరిత్ర:
అరవైఏనిమిది సంవత్సరాల మహోజ్వల కృషి
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

మనది జాతీయమైన విదేశాంగ విధానం:
విషయనిర్ణయ సభలో పండిట్ నెహ్రూ ఉద్ఘాటన
—2 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 291 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO శనివారము 23-1-1954

పాకిస్తాన్‌కు అమెరికా సైనికసహాయం ప్రమాదాలకు దారితీస్తుంది

విద్యావిజ్ఞాన సముపార్జనే విద్యార్థులప్రథమకర్తవ్యం

యువజన మహాసభలో కాంగ్రెస్ అధ్యక్షుని ఉద్బోధ

కాంగ్రెసునగర్, జనవరి 21: 'నిజంగా స్వతంత్రమైన బహుశ్రద్ధి దేశాల్లో భారతదేశ మొకటి. ఇతరుల వత్తిడి' లొంగకుండా భారతదేశం తనకు యిష్టమైన విధానాలను అనుసరిస్తున్నది స్వతంత్ర దేశాలని చెప్పబడే దేశాలు లెక్కకు మిక్కిలిగా వున్నాయి. కాని అవి నిజంగా యితర దేశాలకు ఉపగ్రహప్రాయమైనవి' అని ప్రధాని పండిత నెహ్రూ యిక్కడ ఉద్ఘాటించారు.

నేటిరాత్రి యువజన మహాసభలో ఉపన్యసించిన విద్యార్థులు వివిధ సమస్యలను యెదుర్కొన్నవి, వ లేవి జయప్రదంగా పరిష్కరించ గలగడానికి గాను మంచి శిక్షణమును అలవరచుకొనాలని ఉద్బోధించారు.

భారతదేశ విదేశాంగ విధానమును సూర్చి, విద్యార్థులు రాజకీయులలో పాల్గొనవలెనా పాల్గొనకూడదా అనే విషయమును సూర్చి, పంచవర్ష ప్రణాళికను సూర్చి, కాంగ్రెసులో పేరవలెనా అనే విషయమునుసూర్చి, దేశసేవ చేయడానికి ఉత్తమ మార్గమును సూర్చి తమ అభిప్రాయాలు తెలపాలని విద్యార్థులు ప్రధానిని కోరారు.

మొదటిప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని ఇలా అన్నారు: "భారతదేశ విదేశాంగవిధాన మెట్టిదో అర్థం చేసుకోవాలంటే ప్రపంచమును అర్థం చేసుకోవాలి. ప్రపంచములో యెట్టిఘట్టాలు జరిగేవనే, తెలుసుకోవాలి. మీరు చెప్పుకొనే విద్య వివిధ సమస్యలను అవగాహన చేసుకుని వాటిని పరిష్కరించే శక్తి పాటుశ్యాలను మీకు కలిగించేదిగా వుండాలి మీ మనస్సు సంగతిలో తి అంచువలె నిశితమైనదిగా వుండాలి ప్రతి విషయమును బాగా ఆలోచించడానికి, పని చేయడానికి తగినదిగా వుండాలి. అత్యంత ఆకర్షణీయము, ఆశ్చర్యకరము అయిన తీ ప్రపంచ రహస్యాలను తెలుసుకొనే అవకాశ కలిగించేదిగా వుండాలి.

"విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనవలెనా లేదా అనే ప్రశ్న కేవలము హాస్యాస్పదమైన ప్రశ్న ఈ ప్రశ్న అజ్ఞానమును విప్లవిస్తున్నది. విద్యార్థులు తమ దృష్టిపథంలోకి వచ్చే దాన్ని సూర్చి విచారించాలి రాజకీయములు వేరు. పమ్మె రాజకీయ సంబంధమైనవని చెప్ప వీలు లేదు. ఈరోజు గీపులు రాజకీయ సంబంధమైనవని చెప్ప వీలులేదు జాతీయ సంఘంలో పమ్మెలు బహు అరుదుగా జరుగుతాయి ఉపాధ్యాయులకిన్నీ శిష్యులకిన్నీ మధ్య సహకారభావం కలిగించడమే విద్య పరిమార్గం; సంఘర్షణలు కల్పించడం లేదు.

"అంతర్జాతీయ రాజకీయాలనే ఒక రకమైన రాజకీయాలు వున్నవి. ఒకానొక పక్షము ప్రభుత్వానికి ప్రతికూలంగా అందోళన చేయడం ఈ రకం కిందికి వస్తుంది. విద్యార్థులకు యిట్టి పని కి వుండకూడదు. విద్యావిజ్ఞాన సము పార్జనము అతిని ప్రథమ కర్తవ్యంగా వుండాలి. ముందు తమ కర్తవ్యములను చక్కగా నిర్వర్తించడానికి గాను యిప్పుడు వారు శారీరక, మానసిక శక్తులను వృద్ధి చేసుకోవాలి మీరు శరీరమును బలిష్ఠం చేసుకోండి శీలమును అలవరచుకోండి ఆధ్యాత్మిక సమతుల్యమును అలవరచుకోండి పూర్వము అన్ని విషయాలలోను కొంత విద్యార్థులకు బోధిస్తూ వుండేవారు. ఈ కారణంచేత వారికి విజ్ఞానం కలుగుతూ వుండేది. శాస్త్రాభివృద్ధిలో ఏదో ఒక విషయంలో మాత్రమే విద్యార్థులకు ప్రావీణ్యం కలిగేటట్లు చేస్తున్నారు విద్యార్థులకు సామాన్య విజ్ఞానము వుండాలి. ఏదో ఒక విషయంలో ప్రత్యేక ప్రావీణ్యము వుండాలి. పతి పౌరుడుగా వుండడానికి సామాన్య జ్ఞానము అవసరము. మనిషికి మనిషికి తేడాలు వుంటాయి. కాని అభివృద్ధి కావడానికి అందరికీ సమానావకాశాలు వుండాలి.

"విద్యార్థులు కాంగ్రెసులో చేరాలా? అని మీరు అడిగారు. మీరు కాంగ్రెసులో అంతర్భాగంగా వున్నారు కనుక మీరు కాంగ్రెసు పక్షపాతి కనుక విద్యార్థులే ఈ ప్రశ్నకు సమా

(2 వ పేజీ చూడుడు)

రాజధాని హైకోర్టు రెండు గుంటూరు విజయవాడ ప్రాంతంలోనే ఉండాలి

ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. జి. రాజు స్పష్టీకరణ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

విజయవాడ, జనవరి 22: "మద్రాసునుంచి మార్చవలసిన స్థితి విశాలాంధ్ర యేర్పడేవరకూ, వీలయినంత అవసరాన్ని బట్టి ఆంధ్ర హైకోర్టును తాత్కాలికంగా విశాఖపట్నంలో పెట్టుకొనుటకు అభ్యంతరం చెప్పవలసిన పని లేదు అయితే విశాలాంధ్ర యేర్పడని పక్షంలో, ఆర్థిక సదుపాయము, పరిపాలన సౌలభ్యము దృష్ట్యా హైకోర్టు రాజధాని రెండూ ఒకచోటనుండాలి అందుకు తగినచోటు గుంటూరు విజయవాడప్రాంతమే" అని ఆంధ్రప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి వి జి రాజుగారు, నేడిక్కడ ఆంధ్రపత్రిక విలేఖరితో చెప్పారు.

"1955 ఏప్రిలోగా విశాలాంధ్ర రాకపోతే, గుంటూరు విజయవాడ ప్రాంతమే ఆంధ్రరాష్ట్ర రాజధాని కాలిల్సాలని మా పార్టీ ప్రస్తావం చేసింది" అని గూడా రాజుగారు యీ సందర్భంలో అన్నారు

తిరుపతి విశ్వవిద్యాలయం విషయం ప్రస్తావిస్తూ, రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయం కావలిల్సడంలో, ఎవరూ ఆక్షేపణ చెప్పవలసిందేమీ లేదని, అయితే తుంబురుగా ఒక గడువు నిర్ణయించుకొని ఆగడువులోపల, అక్కడ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను బాగా అభివృద్ధిలోకి తేవాలి, తిరుపతిలో యూనివర్సిటీ తరగతులను యేర్పాటుచేసి అభివృద్ధిలోకి తెచ్చేదాకా, పరిస్థితి నిర్వహణ, తదితర మైన కార్యక్రమము కమ్మకూడదా?, రాయలసీమ కళాశాలలన్నింటిని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంచేయాలని రాజుగారు చెప్పారు.

రాజుగారు యీ ఉదయం మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

ఆంధ్రరాష్ట్ర ప్రజాసోషలిస్టు మహాసభ

విజయవాడ, జనవరి 23: ఆంధ్రరాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ మహాసభ, ఫిబ్రవరి 20, 21 తేదీలలో గుంటూరులో జరుగుతుంది కడింపల్లి వరసింహారావుగారు అధ్యక్షులుగా, పన్నపనేని వెంకట్రావు, జి. వరదయ్యగారలు ఉపాధ్యక్షులుగా, టి. పట్టాభిరామయ్యగారు కార్యదర్శిగా, శ్రీయుతులు వి. సీతారామయ్య, వి వి సుందరరావుగారలు సహాయ కార్యదర్శులుగా, యం వాసవయ్యగారు కోశాధికారిగా అభ్యర్థనసంఘం ఏర్పాటైంది

కాంగ్రెస్ విషయనిర్ణయ సభలో పలువురు సభ్యుల హెచ్చరిక

నిర్బంధ సైనిక శిక్షణ అమలుచేయాలని కొందరి సూచన: కార్యవర్గ తీర్మానానికి ఆమోదం

కాంగ్రెసునగర్, జనవరి 22: పాకిస్థానుకు సైనిక సహాయం చేయటానికి అమెరికా చేసిన ప్రతిపాదనలకు ఆందోళన వెల్లడిస్తూ కాంగ్రెసు కార్యవర్గం, తయారుచేసిన తీర్మానాన్ని విషయనిర్ణయ సంఘం నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది సభకు పండితనెహ్రూ అధ్యక్షత వహించారు.

విశ్వాసాధారణ గానము శర్మ ప్రారంభిస్తూ ఆ ఒడంబడికను సరించిన పూర్తి వివరాలను సభ్యులకు తెలియజేసే నిమిత్తం ఏ ఐ సి. సి. రహస్యసమావేశం ఒకదానిని సమావేశపరచాలని అధ్యక్షుడికి సూచించాడు కాశ్మీర్ సమస్యపరిగా వ్యవహరించిన దిన్నప్పటంగా చెప్పి ఉన్నప్పుడు, ఆ దేశానికి అమెరికా సైనిక సహాయం చేయకోవటం అనుచితమని అన్నాడు ఆ ఒప్పందం ఆసియాలో ఉన్న సుంచినంతిలేనిదనీ, నాశనం చేస్తుందనీ అయన హెచ్చరించాడు.

తీర్మానంలో "స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాలకు ఎంతో కాలం నుంచీ అండగా ఉన్న అమెరికా" అన్న వాక్యాన్ని రద్దు చేయాలని కాశీప్రసాదముఖర్జీ (బెం) గారు ప్రతిపాదించారు. అమెరికా చేసేది స్వార్థం కోసమనీ, అమెరికా సహాయంవల్ల కాశ్మీర్లో పాకిస్థాన్ దౌర్జన్యం జరుగుతుందనీ అయన హెచ్చరించాడు.

కె. కె. నాగారు మాట్లాడుతూ పాకిస్థానుకు సైనిక సహాయం చేయవద్దని భారతప్రభుత్వం అమెరికాను కోరాలని తీర్మానంలో ఉన్న మాటకు ఆక్షేపణ తెలిపారు. తన మాట ఒకవేళ వినకపోతే, మరో కరికైనా సహాయం చేస్తానని అమెరికా బెదిరిస్తున్నదనీ, కాబట్టి కాంగ్రెస్ అధ్యక్షుడు తివ్రవైఖరి మార్చు మని భారత ప్రజలందరికీ సైనిక శిక్షణ ఇప్పించి ప్రమాదాన్ని ఎదుర్కోవాలనీ అయన సూచించారు.

కెంగల్వరాయన్ (తమిళ్) గారు మాట్లాడుతూ కొమింటాంగ్ చైనాలో మాదిరి పాకిస్థాన్‌లో కూడా అమెరికా సహాయం చేసికి కాపాడగలదని హెచ్చరించారు.

ఆర్థిక సహాయాన్ని ప్రతిఘటించండి

శ్రీమతి అరుణాసైతి (బెం) గారు మాట్లాడుతూ అమెరికా పాకిస్థానుకు ఆర్థిక సహాయం చేసే ఇండియా ఎప్పుడూ అభ్యంతర పెట్టదనీ, సైనిక సహాయం చేయదలిస్తే మనుకు ప్రతిఘటించక తప్పదనీ, అది ఇండియాకే కాక పాకిస్థానుకు కూడా ప్రమాదకరమనీ అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి లేని సైనిక సహాయం హానికరం

మొదలియంతి తిరుమలరావు గారు మాట్లాడుతూ అమెరికా ఇచ్చే ఆయుధాలతో కాశ్మీర్ వ్యవహారాన్ని తేల్చవచ్చునని పాకిస్థాన్ నాయకులు అనుకుంటుంటే వాళ్లు

(5 వ పేజీ చూడుడు)

పద్మశ్రీ

హైద్రాబాద్‌లో ధాన్యసేకరణ విరమణకు ప్రకటన

రాష్ట్రంలో ఆహారపరిస్థితి బాగుపడిందని మంత్రి చెన్నారెడ్డిగారి ప్రకటన

హైదరాబాదు, జనవరి 21 "సంస్థానంలో బియ్యం పరిస్థితి మెరుగుగా ఉన్నందున 'వచ్చే సంవత్సరం ధాన్యసేకరణ బహుశా విరమిస్తే విరమించవచ్చు"నని హైదరాబాదు వ్యవసాయమంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డిగారు నిన్నటి దినం రేడియో ప్రసంగంలో ఉద్ఘాటించారు.

అయితే, 1954 సంవత్సరం అవసరాలకు మాత్రం 50 వేల టన్నుల బియ్యం సేకరించడానికి ప్రభుత్వం ఉద్దేశించినట్లు కూడ అయన చెప్పారు జొన్న పంట మాత్రం తీయేదు సంస్థానంలో కొంత దెబ్బతిన్నది అయితే దేశం మొత్తంమీద పెట్టధాన్యాల పంట పై చేయిగా వుంది హైదరాబాదు కూడ 30 వేల టన్నుల జొన్న ఎగుమతి చేస్తామని చెప్పింది. అందులో 10,000 టన్నులు మైసూరుకు, 20,000 టన్నులు బొంబాయికి కేటాయింపబడినవి అని కూడ రెడ్డిగారు తెలియజేశారు.

తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రణాళికను ప్రాంతం కమిషనువారు త్వరలో మే పంచవర్ష ప్రణాళికయందు చేర్చగలరని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్లు కూడ అయన చెప్పారు.

(స్వ. మి.)

నెహ్రూ చిత్రాల కొరకు దర్జీ దుకాణంపై దాడి

బ్రిటిష్ గయానాలో పోలీసు చర్యలు

జార్జిటవున్, జనవరి 21: బ్రిటిష్ గయానా రాజధాని జార్జిటవున్‌లో పుట్టుపనివారి దుకాణంమీద దాడిచేసి అతనివద్ద వున్న నెహ్రూచిత్రాలను పగలగొట్టి చుట్టుపోయారు

శ్రీమతి జగన్ ఈ పురుగు వచ్చి పడ్డం పోలీసులకు అసమానాన్ని కల్గించింది అమె వచ్చిన వెంటనే అంతరం ఒక అరగంటలో ఈ దాడి జరిగింది.

కరాచీ సమీపంలో ఘోర రైలు ప్రమాదం

200మందిప్రయాణీకులమరణం: రెండుపెట్టెలుపూర్తిగాభస్మీభూతం

కరాచీ, జనవరి 21: నేటి ఉదయం ఇక్కడికి 75 మైళ్ల దూరంలో ఘింపూర్ దగ్గర దారుణమైన రైలుప్రమాదం జరిగి దాదాపు 200 మంది ప్రయాణీకులు దుర్మరణం చెందారు. కరాచీ వస్తున్న మెయిల్ బండి పట్టాలు తప్పిన పెట్రోలు వాగనుకు 'డీకొట్టుకొనుటంవల్ల పెట్రోలు మండిపోయి మెయిలుపెట్టెలు అంటుకున్నవి కనీసం 70 మంది ప్రయాణీకులు ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు—ఈ మంటల్లో చిక్కుకుని బ్రతికి వుండగానే కాలిపోయినారు.

మెయిలులో ప్రయాణం చేస్తున్న పాకిస్థాన్ విదేశాంగమంత్రి జఫ్రుల్లాఖాన్ స్వల్పగాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు.

పెట్రోలు వాగను తీసుకుని ఎగువకు వెడుతున్న ఎక్స్‌ప్రెస్ గూడ్స్ బండిలో చివరి పెట్టె హఠాత్తుగా పెలిపోయి పట్టాలకిప్పి పక్కనే వున్న మెయిల్ లైన్‌మీద పడిపోయింది. అంతా దట్టంగా పొగమంచు కప్పి ఉన్నందువల్ల మెయిలు బండికి ఈ వాగన్ వారిలో ఉన్న సంగతి తెలియలేదు 60 మైళ్ల వేగంతో వచ్చి అది అమాంతంగా ఆవాగన్‌ను గుద్దుకున్నది. వెంటనే పెట్రోలు భగ్నమయి మెయిలులో మొదటి రెండు పెట్టెలు, పక్కనే ఉన్న ఎక్స్‌ప్రెస్ గూడ్స్‌లో ఇతర మూడు వాగన్లు అంటుకున్నవి. వాగన్లు డీకొనటంవల్ల మెయిల్ బండి గూడ్స్ రైలుకు పక్కనే నిలిచిపోయింది. మెయిలులో మొత్తం 6 పెట్టెలు తగలబడిపోయినవి.

మెయిలు బండి అంటుకున్న మొదటి 2 పెట్టెలు అడవాళ్ళని కాపాడటంతో పరిస్థితి మరీ దారుణమయిపోయింది. ఆకాశం అంటుతున్న పెట్రోలుమంటలనుంచి తమ వాళ్లను రక్షించటానికి కూడా ఎవ్వరూ సమీపించలేకపోయినారు. భార్యా బిడ్డలు నిలువునా తగలబడుతుంటే ఏమీ చేయలేక విడుస్తున్న తండ్రులూ, పిల్లలు మాడిపోతుంటే ఆర్తిస్తున్న తల్లులూ, కాలిపోతున్న జనం కేకలతో కాలూ-చేతో మహా భీభత్సకరంగా అదృశ్యం తయారయింది. ఇండియా, పాకిస్థాన్‌ల చరిత్రలో ఇంత పెద్ద రైలు ప్రమాదం ఎరగరని తెలుస్తున్నది.

ప్రమాదంవల్ల పెలిఫోన్ తీగలు కూడా తెగిపోవటంవల్ల వర్తమానం కరాచీకి చాలా ఆలస్యంగా తెలిసింది. సరవంతారం కేసుండా, మోటారు రోడ్డుకు 28 మైళ్ల దూరంలో ఉన్న ప్రదేశంలో ఈ ప్రమాదం జరగటంవల్ల సహాయం తక్షణమే అందటానికి కూడా వీలులేకపోయింది

అయితే విషయం తెలిసిన వెంటనే సహాయం వచ్చింది. ఒక ఇంజను మెయిలులోని మిగిలిన పెట్టెలను దూరంగా లాక్కువెళ్ళి అవి కూడా తగలబడిపోకుండా రక్షించింది.

ప్రభుత్వ ప్రకటన ప్రకారం 80 మంది గాయపడ్డారనీ, చనిపోయిన వారి సంఖ్య అంతా చేయబడుతున్నదనీ తెలుస్తున్నది.

పాకిస్థాన్ విదేశాంగమంత్రి జఫ్రుల్లాఖాన్ విశేష పెట్టెల్లో ఒకదాంట్లో ప్రయాణం చేస్తున్నారు. ప్రమాదం జరిగే సమయానికి అయన ఉదయపు మాక్ చేసుకుంటున్నారు. డీకొట్టుకున్నప్పుడు రైలుకు దుప్పుకుతూలి పక్కన పడగా, స్వల్ప గాయాలు తగిలినవి. పెట్టెలోనుంచి కిందికిదిగి చూడగా, నుందరి పెట్టెలు మండిపోతూ కనిపించినవి కరాచీనుంచి పాక్ విదేశాంగ కార్యాలయంవారు పంపిన కారు ఒకటి అతి కష్టంమీద ప్రమాదప్రాంతాన్ని చేరుకుని అయన్ను కరాచీ తీసుకుని వెళ్ళింది:

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ పుష్య మా॥ పంచమి
1954 సం॥జనవరి 23 శనివారం
మా॥ పంచమి ప 12-28 పూర్వ ప. 10-48
వర్జ్యం లే 6-48 ల 8-30 వ.
మా॥ పంచమి జనవరి 24 ఆదివారం
మా॥ పంచమి ప 2-48 ఉత్త ప 1-28
వర్జ్యం లే 10-48 ల 12-37 వ.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యెంచరించిన పరమ
యత్నవియమున తన మనంబుక రగిన ఆ
కొరంకల నవనేయుటకని కరాయమను
నరమదర్శకరమం కెంపు-(మహోదారమను)

శ్రీ విజయ సం॥ పుష్య మా॥ పంచమి
శనివారం

కల్యాణి కాంగ్రెస్

నాలుగురోజులుగ కల్యాణిలో జరుగుచున్న కాంగ్రెసు సభలలో అంతర్జాతీయ సమస్యలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం, ప్రస్తుత పరిస్థితులలో తప్పనిసరి. క్రిందటి సంవత్సరం నాసిక్‌లో కాంగ్రెసు 58 వ మహాసభ జరిగినప్పట్నుంచి నేటివరకూ దేశీయ పరిస్థితులలో పెద్దమార్పులు ఏమీ రాలేదు. పందవర్ష ప్రణాళిక నిర్విఘ్నంగా అమలు జరుగుచున్నది. ఆర్థికపరిస్థితులు క్రమంగా దక్కబడుచున్నవి. ఆహారధాన్యాల కొరత దాదాపు తీరిపోయింది. పంటలు బాగాఉండింది. పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి పెరిగినది.

కాగా, అంతర్జాతీయ పరిస్థితులే కొంతవరకు విషమించినవి. భారతదేశం బాధ్యతలు పెరిగినవి. బాధ్యతల నిర్వహణకు పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. భారతదేశానికి 1953-54 పరీక్షాకాలమైంది. కొరియా యుద్ధఖైదీల సమస్యను పరిష్కరించి పరిస్థితి బాధ్యతతో, తటస్థరాజ్యాల కమిషన్ అధ్యక్షుడు స్వీకరించి సందువల్ల, హెచ్చుగా భారతదేశానిదే అయినది. దక్షిణ కొరియా ప్రభుత్వము, అమెరికా అడుగడుగునా ఎన్ని ప్రతిబంధకాలను కల్పిస్తూ వచ్చినప్పటికీ, భారత కార్యదారీ దళము, తటస్థరాజ్య సంఘ కమిషన్ అధ్యక్షుడు శ్రీ జనరల్ తిమ్మయ్య తమ విధులను, బాధ్యతలనుఅత్యంత సమర్థతతో నిర్వహించిరి. రాజకీయ సమావేశం విషయమై ప్రతిష్టంభనం ఏర్పడివుండక పోయి నట్లయితే కొరియా యుద్ధఖైదీల సమస్య తిరిగి విషమించివుండేదిగాదు. అమెరికా, దక్షిణకొరియా ప్రతినిధులు భారతదేశ ప్రతిపాదనను అంగీకరించి ఖైదీలకు నచ్చజెప్పే గడువును పెంచివున్నట్లయితే, తటస్థరాజ్య కమిషన్ మూడు మాసాల కృషి అనంతరం ఏ పక్షం ఖైదీలను ఆ పక్షానికి అప్పగింత పెట్టవలసిన పరిస్థితి ఏర్పడివుండేదిగాదు.

కొరియాలో భారతప్రభుత్వం అనుసరించిన విధానము, తీసుకున్న దర్యలు సక్రమమైనవేని ప్రజలు ఆమోదించడం అవసరం. భారతప్రభుత్వం రష్యా, చైనాలను తృప్తిపరచడానికి ప్రయత్నిస్తూ బ్రిటన్, అమెరికాలను దూరంచేసుకుంటున్నదని కొందరూ, కొరియాలో గడువుతీరిన పిదప ఖైదీలను ఆయాపక్షాలకు తిరిగి అప్పగింత పెట్టి అమెరికాను, దక్షిణకొరియాను తృప్తిపరచడానికి ప్రయత్నించిందని మరికొందరూ విమర్శిస్తున్నారు. అట్టి సందర్భంలో భారత ప్రభుత్వ కొరియా విధానాన్ని భారతజాతీయ కాంగ్రెసు కూలంకషంగా పర్యించి, అభిప్రాయాన్ని వెల్లడించడం అవసరం. కాంగ్రెసు కార్యవర్గం తయారుచేసిన తీర్మానాన్ని మహాసభ విషయనిర్ణయ సంఘం యథాతథంగా ఆమోదించినది. తీర్మానాన్ని విపరిస్తూ, ప్రపంచ పరిస్థితులను సమీక్షిస్తూ పండిట్ నెహ్రూ చేసిన ప్రసంగాన్ని, విదేశాంగ విధాన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ గోవిందవల్లభపంత్ చేసిన ప్రసంగాన్నీ గమనించిన మీదట విషయనిర్ణయసభ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడంలో ఆశ్చర్యమేమీ లేదు.

కొరియా తర్వాత భారతదేశానికి ప్రత్యక్ష సంబంధం వున్న సమస్య పాకిస్తాన్-అమెరికా సైనిక సహాయక ఒప్పందం. ఈ సమస్యపై ప్రధాన మంత్రి నెహ్రూ ప్రభుత్వాభిప్రాయాన్ని పార్లమెంటులో స్పష్టంచేశారు. పాకిస్తాన్ సైనికబలం, యుద్ధనిర్వహణ శక్తి వృద్ధిలయి నందు వలన భారతదేశానికివచ్చినప్రమాదమేమీ లేదు. పాకిస్తాన్‌తో సరితూగగల ఆయుధబలాన్ని భారతదేశం పొందలేకపోయినాని ఆయుధబలాన్ని వృద్ధిచేసికొనుటకు, యుద్ధనిర్వహణ శక్తిని వృద్ధి చేసికొనుటకు భారతదేశం పూనుకుంటే, అభివృద్ధి కార్యక్రమాలను అన్నింట్లో ఆపివేయవలసి వస్తుంది ఇప్పుడిప్పుడే స్థిమితపడుతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి తారుమారవుతుంది. కాశ్మీరు సమస్యా పరిష్కారం మరింత క్లిష్టమవడమేగాక, అయిదు సంవత్సరాలుగా ఆగి వున్న సైనిక దర్యలు తిరిగి ప్రారంభమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. ఇరుగుపొరుగు దేశాలలో జరుగుతూవున్న సంఘటనలను గమనించి తదనుగుణంగానే భారతదేశం తన విధానాన్ని నిర్ణయించుకోవలసి వుంటుంది. కాంగ్రెస్ మహాసభ పాకిస్తాన్-అమెరికా ఒప్పందం గురించి అమెరికాకు ప్రభుత్వము, అమెరికా అడుగడుగునా ఎన్ని ప్రతిబంధకాలను కల్పిస్తూ వచ్చినప్పటికీ, భారతదేశ అధికారులు అపార్థం చేసుకొనక, శ్రద్ధగా పరిశీలించెదరనే ఆశించుచున్నాము.

కాంగ్రెస్ మహాసభలో ఈ రెండు సమస్యలతోబాటు అనేక ఇతర సమస్యలను పరిశీలించవలసివున్నది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ విషయమై విషయనిర్ణయ సభవారు చేసిన తీర్మానంపై మహాసభలో దర్చ కొంత తీవ్రధోరణిలోనే జరుగవచ్చును. కాని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ విషయంలో, కమిటీవారి నివేదిక కాక పూర్వం కాంగ్రెస్ ఒక క్రొత్త విధానాన్ని నిర్ణయించజాలదు

కాంగ్రెసు సంస్థ ఏర్పడి అరవై ఎనిమిది సంవత్సరాలైంది. దేశంలోనూ, సంస్థలోనూ ఈ ఏడు దశాబ్దాల్లో ఎన్నో మార్పులు వచ్చినవి ముఖ్యంగా 1947 లో భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందినప్పట్నుంచీ కాంగ్రెసుసంస్థ కార్యవిధానము పూర్తిగా మార్పుపొందవలసి వచ్చినది. కాంగ్రెసు సంస్థ అంగనిర్మాణంలోనూ కొన్ని మార్పులు అవసరమైనవి. కాంగ్రెసు అధ్యక్షుడు ఉద్ఘాటించినట్లు అధికార స్వీకరణతో కాంగ్రెసులో మార్పులు రావడం సహజము. కాని గత పది సంవత్సరాల్లోనూ కాంగ్రెసు సంస్థలోగాక, కాంగ్రెసువాదులలో విపరీతమైన మార్పులు వచ్చినవి. అందువల్లనే కాంగ్రెసుసంస్థ కొన్ని ప్రాంతాల్లో దుర్బలమైంది. కాంగ్రెసును పటిష్ఠంచేసినగాని భారతదేశంలో శాంతి, భద్రతలకు రక్షణ లేదు. భారతప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలే ఉత్తమమని ప్రజలు భావించిన కాంగ్రెసులో సంపూర్ణ విశ్వాసం కలిగి వ్యవహరించక తప్పదు.

కల్యాణి కాంగ్రెసుదర్చలు, తీర్మానాలు, కాంగ్రెసువాదులకు, ప్రజలకు వారి కర్తవ్యాన్ని బోధించడమే గాక, అట్టి కర్తవ్య నిర్వహణకు వారిని ప్రోత్సహింపగలదని ఆశించుచున్నాము.

ఆంధ్రప్రభుత్వ విద్యా విధానం

మంత్రి పట్టాభిరామారావుగారి ప్రకటన

మద్రాసు, జనవరి 22: ఆంధ్ర ప్రభుత్వానికి విద్యా విధానాన్ని గూర్చి ఇంతవరకు ఎట్టి ఆలోచనా లేదనీ, విధానం ఎల్లా ఉండాలనేదాన్ని గూర్చి పరిశీలనకు ఒక కమిటీని ప్రభుత్వంవారు నియమించనున్నారనీ, వారి నివేదిక వచ్చాక ఆంధ్రప్రభుత్వం విధానాన్ని నిర్ణయిస్తుందనీ ఆంధ్రప్రభుత్వ విద్యామంత్రి బలును ప్రభాకర పట్టాభి రామారావు గారు నేడు ఆంధ్రపత్రికకు ప్రతినిధికి తెలియచేశారు. ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం సాధారణంగా ప్రభుత్వ విధానంగానూ అవగాహనచ్చుకొని దాన్ని వ్యాప్తి చేయడానికి చాలా ధనం అవసరమన్నారు. ప్రభుత్వం నియమించదలచిన విచారణ సంఘ సభ్యులు తమను అన్నదీ నిశ్చయం చేశారా అని మంత్రిగారిని అడగా అది ఇంకా తేలలేదనీ, కమిటీ ఒకటి వేస్తామనీ శాసన సభ్యులకు చెప్పి ఉన్నామనీ అన్నారు.

మద్రాసు, జనవరి 22: ఆంధ్ర మహిళాసభ అడయార్ నర్సింగ్ హోం ఆవరణలో పిల్లలబాధ్యతను, నర్సులపనిని గృహానికి శ్రీమద్రాసు గవర్నర్ శ్రీ ప్రకాశ్ గారు జనవరి 24 వ తేదీ పాయంత్రం 5 గం.లకు కంపుస్థాపన జరుపుతారు.

విద్యార్థులకు పండిట్ నెహ్రూ ఉద్బోధ

(1-వ పేజీ తరువాయి)

థానం ఆలోచించుకోవాలి. ఇప్పటికి దేశమునకు కాంగ్రెసు అత్యావశ్యకమనే విషయాన్ని జ్ఞాపకముంచుకోవాలి. ఇప్పటికీ అత్యాపాక్షి ప్రేరేపించినట్టి విద్యార్థులు సమర్థి కాంగ్రెసు వధ్యులుగానూ, రాజకీయ ప్రచారములుగానూ వుండగూడదని హెచ్చరించదగును. విద్యార్థులు దేశమంతటా వున్న మహా తరమైన జాతీయప్రాశస్త్యాలను వీక్షించాలి. ఈ ప్రాశస్త్యాలలో కొన్ని దేశము యొక్క స్వరూపమును మార్చివేశాయి. అవి అత్యంత ఉత్సాహకరముగా వున్నవి.

"విద్యార్థులు గొప్ప ఆశయ ప్రేరితులుగా వుండాలి. ఇప్పుడు ప్రభుత్వంలో ఉద్యోగం సంపాదించడమే వారి ఆశయంగా వుండడం సంతాపకరం గిస్తున్నది. మారు ఏర్పాటి అవలంబించినా కానిలో ఉత్తమశ్రేణి వారుగా వుండాలి. ఉత్తమవారుడు కావడానికి విజ్ఞానము, మానసిక బలము, శాంతికజ్ఞానమూ వుండాలి"

డా॥ కేసకర్

సమాచార, ప్రచార శాఖమంత్రి డా॥ కేసకరు మాట్లాడుతూ విదేశీయులకుండే అధికారములు వాళ్ళకు దానికి మనం అందోళన చేశాము. ఇప్పుడు మనకు స్వాతంత్ర్యం వచ్చింది. కనుక భూర్వంలాగా మనం అందోళన చేయరాదు. దేశమును పునర్నిర్మాణం చేయవలసిన కార్యమును మనం నిర్వర్తించాల్సి వున్నది. తమ శాఖకోసం ప్రజలకు పాధించుకోవాడానికి విద్యార్థులలో విరాళాలాదమును వ్యాపింపజేస్తున్న వారివలన తగుజాగ్రత్త వహించాలి. వీరు యితర దేశాలలో జరిగిన శుభ్రపరచడానికి గొప్పదేనని చెప్పుతున్నారు. కాని తమ మూడు శాఖలగేంద్రలో ఈ దేశం లా అభివృద్ధి అయింది. యితర దేశాల్లో, రష్యా, చైనా, అమెరికాలలో జరిగిన పనితో తులతూగేపని మన దేశంలో జరిగింది. రష్యాలో, 30 వేళ్లలో, రక్తపాతంతో జరిగినపని మనం రక్తపాతంలేకుండా కొద్ది సంవత్సరాల్లో సాధించాము. విద్యాసంస్థలను స్తంభింపజేసి ఏకైకోద్దేశ్యంతో విద్యార్థులు ఆందోళన చేయగూడదు. రాజకీయాల్లో పాల్గొనేపక్షం విద్యార్థులకు వున్నప్పటికీ మొదట వారు శాఖకు చేతకు వుంటాల్సిన సుగుణాలను అలవరచుకోవాలి ఇటి సుగుణాలను అలవరచుకోకుండా శాఖ కీయాల్లో దిగితే ఉభయ భ్రష్టత్వం సంభవించగలదని" అని అన్నారు.

"మనది జాతీయమైన విదేశాంగ విధానం"

విషయ నిర్ణయ సభలో అధ్యక్షుడు నెహ్రూ ఉద్ఘాటన

ఏదీఏ కానా విధాననిర్ణయ స్వాతంత్ర్యాన్ని వదులుకోమని స్పష్టీకరణ

కాంగ్రెసునగర్, జనవరి 21: ఆటంబాంబులు ఎగిరినా సరే, మరేమి జరిగినాసరే భారతదేశం తన విదేశాంగ విధానం విషయంలో స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను వదులుకోదని కాంగ్రెస్ అధ్యక్షుడు జవహర్లాల్ నెహ్రూ ఇవ్వాళ కాంగ్రెస్ విషయనిర్ణయసభలో ఉద్ఘాటించారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘం ఇవ్వాళ జవాహర్లాల్ నెహ్రూ అధ్యక్షతన సమావేశమైంది. 450 మందిలో సుమారు 200 మంది ప్రతినిధులు హాజరైనారు. శేషకపై కూర్చొన్నవారిలో కాశ్మీర్ ప్రధాని బక్షీ సలాం మహమ్మద్ ఒకరు. సభాస్థలి త్రివర్ణ పతాకాలు, తోరణాలతో చక్కగా అలంకృతమయింది. రకేల పైచిలుకు ప్రేక్షకులు సమావేశానికి వచ్చారు. ఆకాశం మబ్బుగా వున్నదైనప్పటికీ వాతావరణ మైనది వుంది. పాకిస్తాన్ హైకమిషనర్ రాజా ఘజన్ఫర్ అలీ భారతదేశానికి అతిథులు అవరణలో అగ్రస్థానమిచ్చారు. వీరి రంగు తలపాగాతో ఆయన చాలా ప్రముఖంగా కనిపించారు.

లాంఛన వ్యవహారాలు జరిగాక అ. భా. కాం. సంఘం 59-వ మహాసభ విషయ నిర్ణయ సంఘంగా మారింది. ఆమోదిత పరిహార్థం జాయకమణులు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, బాబూ ఖాన్ బహాదూర్, ఖాన్ అబ్దుస్సమద్ ఖాన్‌లను, దివ్యకారాగారం నాపాంతరం పాకీకవిమ్ కొంది పందుకు అభినందించే తీర్మానాన్ని అధ్యక్షుడు ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించారు.

తిరువాతి కొరియాలో యుద్ధవిరమణ ఒడంబడిక ప్రకారం జరగవలసిన రాజకీయ సమావేశం జరిగి ఇంకా పరిష్కారం కావలసి వున్న సమస్యలను పరిష్కరించాలన్న కాంగ్రెసు వాంఛితాన్ని తెలిపే తీర్మానాన్ని ఆమోదించారు. దీనిపై చర్చ ఏమీ జరగలేదు. కాని అధ్యక్షుడు పరిస్థితిని వివరిస్తూ చిన్న ప్రసంగం చేశారు.

వైదేశికవిధాన తీర్మానం

తిరువాతి ఉత్తర ప్రదేశ ముఖ్యమంత్రి గోవిందవల్లభపంత్ విదేశాంగ విధానంపై తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానిపై ప్రసంగిస్తూ ఆయన విదేశీవ్యవహారాలపై విషయంలో దేశ ప్రతిపాదిక విధానం ఈ తీర్మానంలో పొందుపరచబడి వున్నదన్నారు. భారతదేశం 'ఎవరితో మా చేరవు' విధానాన్ని ఇదివరకు అనుసరించిందనీ యిపుడు అనుసరిస్తున్నదనీ యికముందు గూడా అనుసరిస్తుందనీ తమకు విధానాన్ని అవలంబించడమే మన్యులుగానీ, దేశాలు గానీ ఇంకా వున్నట్లయితే వారు మన చరిత్ర మన సంస్కృతిని, స్వాతంత్ర్యోద్యమాన్ని మరచిపోయారన్న మాట. ప్రాథమిక విషయాలకు సంబంధించి అంతర్జాతీయ ఈ విధానం మహాత్మాగాంధి, జవహర్లాల్ నెహ్రూల జాయకత్వాన దశాబ్దాలక్రితం మా ప్రేక్షకించుకొన్న పాతవిధానమే. ఈ విధానాన్ననుసరించి భారతదేశం ఏ పెద్ద బలిష్ఠదేశమైనా చిన్న బలహీన దేశీయ వ్యవహారాలలో సైనికంగా కలగ చేసుకోవటాన్ని నిరసిస్తుంది. పెద్ద రాజ్యాలు ఆయుధబలం చూపితే 86 కోట్ల భారతీయులు లొంగిపోయి తమ ప్రాథమిక సిద్ధాంతాలకు భిన్నమైన విధానాన్ని అంగీకరిస్తారని తలిస్తే అది పెద్ద పొరపాటు ప్రపంచంలో ఎవ్వరి పెదరింపులకూ మనం లొంగం అని ఆయన అన్నారు.

ఎన్. వి. గాడ్గిల్ తీర్మానాన్ని బలపరుస్తూ మన విదేశాంగ విధానం యథాతథంగా ఇప్పుడు అగ్నిపరీక్షకు గురి అవుతోందన్నారు. మన దేశం కనక ధియపడినగానీ, మరో అందుకుగానీ ఏ ముసాయితోనైనా ఎటి ఒడంబడిక అయినా చేసుకొంటే మరో ప్రపంచయుద్ధం దగ్గర పడటం అనివార్యం. అయితే మన దేశంపై దురాక్రమణ జరిగితే యుద్ధం తుదివరకూ ప్రతిఘటిస్తామని అందరికీ స్పష్టం చేయాలి. అట్లా మన దేశంమీద ఎత్తి వచ్చేవారికి, వారిని సమర్థి చేయటానికి తిరిగిన ధోరణిని మాత్రమే ఇస్తాము భారతదేశం అమెరికా కండిషనింగ్ రష్యా ఇవన తెరకిందికి జారిపోవిస్తుంది. అని ఆయన అన్నారు.

నెహ్రూ ప్రసంగం

మరి కొందరు మాట్లాడాక తీర్మానం ఆమోదించబడింది. అనైక్య నెహ్రూ తీర్మానం గురించి మాట్లాడుతూ అనుకూలం మారుతున్న, పెరిగిన వంతైన ఈ ప్రపంచంలో ఏది చేసినా బాగా ఆలోచించి చేయాలన్నారు "ఈ విధానానికి తమ భిన్నాభిప్రాయం వుంది ఇదేమీ స్వతంత్రం కాదు. భారతదేశ ప్రతిపత్తిని. దానికి అంటిగాపున్న ఈ మహాసంస్థది. దానికి కూడా మించి దేశం విస్తారంగా, దాదాపు ఏకగ్రీవంగా బలపరిచే విధానం ఇదేనని ఇది దేశానికంతటికీ చెందినట్టిది. అందువలే దీనిని మన దేశీయవిధానం అనవచ్చు ఒక దేశంయొక్క విధానం కొన్ని పరిస్థితులనుబట్టి యా మారుతుంది. అపరిస్థితులు మారితే అవిధానం కూడా మారుతుంది. అయితే దేశీయ విధానం అనేది మనకు వివరంగా తెలియని మరికొన్ని ముఖ్యాంశాలమీదా కూడా ఆధారపడివుంటుంది. అందుచేత అది మారదు. ఈ విధానం ఒక యుక్తినిబట్టిగానీ తంత్రాన్ని బట్టిగానీ ప్రాతిపదిక సిద్ధాంతాన్ని బట్టిగానీ వుంటుం దనుకొంటాం. మొదటి రెండింటి విషయంలో పరిస్థితులనుబట్టి విధానం మారే అవకాశం వుంది. మూడవదాని విషయంలో మాత్రం ఆ అవకాశం వుండదన్నమాట. ఈ మన తీర్మానం ఈ మూడింటపైనా ఆధారపడివుంది. యితి మనం చిరకాలంగా కట్టుబడివున్న సిద్ధాంత ప్రాతిపదికగా కలిగివున్నది. మనవిధానాన్ని మనమే రూపొందించుకొనే స్వేచ్ఛ కలిగివుంటానికి సంబంధించినట్టిది. కనుక ఇది మన సిద్ధాంత ప్రాయమైనట్టిది. కనుక ఏమైనాసరే ఈ స్వాతంత్ర్యాన్ని మనం వదులుకోజాలము. మరికొ రెండు కారణాలను బట్టి చూసినా ఇదే నిర్ణయానికి వస్తాము. ఎక్కడ ఎవరైనాసరే మనం మన విధానాన్ని మనం రూపొందించుకో కూడదంటే మేము సహించము. వారే దీనిని అనుసరించటం ఎట్లాగని ప్రశ్న. ఈ విషయం వచ్చినప్పుడు మనం చేదు ప్రపంచంలో అంతటా జరుగుతున్న అన్ని విషయాలనూ అలోచిస్తాం. ఇతరుల కార్యకలాపాలను విమర్శించకుండా వుండటం చాలా కష్టమైనప్పటికీ, అట్లా విమర్శించకపోతే మన అభిమతం. ఎందుచేతంటే మన కన్నులు ముకుళితాలైనప్పుడు విమర్శ చిత్రీకరిస్తుంది. శాంతి వాతావరణం కలిగించే బదులు క్షోభను కలిగిస్తుంది. అంతర్జాతీయ వ్యవహారంలో హేతువాదాలు చేసుకోవటానికి బదులు ఒకరికొకరు దూషించుకొనే స్థితికి వచ్చామప్పుడు. ప్రజాస్వామ్యంలో వారు బాధించిన మహా జాగరణకి ఇదే. ఇక్కడి సమస్యలు అంతకంటే మెరుగనికాదు. అనేక విషయాలలో ఇతరులకంటే మనం లొచ్చే కూడా. కాని మనకు అలోచించటంలో, ప్రవర్తించటంలో ఒక పద్ధతి వుంది. ఒక శక్తిగల పాలకులు. ఇది మన మహాజాయకత్వం ప్రతిపాదించిన శక్తి. ఇదే మన మహాజాయకుడి చ్చిన శక్తి. ఇది ప్రాచీన సంప్రదాయంలో కూడా ఈ ధోరణి వుంది. స్వాతంత్ర్య పోరాట కాలంలో చూసిన పాపుల్యాన్ని మనం ఇంకా చూపించాలంటే మనం మన తెలివి తేటలను బట్టి వ్యవహరించాలి గానీ మరొకరిని అనుకరించరాదు మన సంప్రదాయం శాంతియుత పద్ధతుల ద్వారా శాంతిగానూ కృషి చేయమంటున్నది. దౌర్జన్యపు పెదరింపులకన్నా యుద్ధం చేస్తామనీ మాటలతోనూ శాంతిని గురించి మాట్లాడి ప్రయోజనం లేదని చెప్తున్నది. మనకు అనేక భాషలున్నాయి. కాని భయం మాత్రం లేదు. గొప్పకి వంతి మన దేశాలవలె మనం భయపడటం లేదని ఘనమైనదిగా చెప్పగలను ఏమి జరిగినాసరే మనకు భయం లేదు. మన విధానం మందగొడి విధానం కాదు. మన విధానం చాలా అర్థవంతమయినదనీ చెప్తాను. మన క్రమం క్రమంగా ప్రపంచం గ్రహించింది. బలిష్ఠమైన దేశాలు సంఘర్షణను తగిలాడుకొనే పద్ధతిలో లేదు. కాని చెప్పుడైన మనగొంతే క్రమంగా ఈ రణగుణ ధ్వనిని మించవచ్చు. కనుక నేను మనం ఎవరితో సైనిక సైత్రికి దిగదలచుకోలేదు. ఇంకా దేశాలతో నిర్మించబడ్డ మైత్రి, స్నేహపూర్వక శాంతియుత సహకారమే మనం కోరుకొంటాము అవిధమైన సంబంధమే మంచిది. అదే శాంతికి మార్గం. అని నెహ్రూ అన్నారు.

తిరువాంకూర్ కొచ్చిన్ ముఖ్యమంత్రి మిరాక్షి దేశాయ్ పాకిస్తానుకు అమెరికా సహాయాన్ని అందించడం తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ ఒడంబడిక తొందర భారతదేశం భయాందోళనకు గురిచేస్తుందని ఇతర స్వతంత్రదేశాలు స్వంత వ్యవహారాలలో జోక్యం కలగజేసుకోవటం కాదనీ, అన్ని దేశాలతో స్నేహంగా వుండటమే భారతదేశ అభిమతమనీ, అయితే తన స్వాతంత్ర్యానికి, ప్రపంచశాంతికి భంగం కలిగించే పనులు ఎవైనా పొరుగుదేశంలో జరుగుతుంటే తన అభిప్రాయాలను వెల్లడించటం సహజమనీ, పొరుగు ఇల్లు తగలబడుతూంటే ఎట్లామాటూ పొరుగోళ్లేమీ ఇక్కడా అంటేవనీ అయనన్నారు. భారతదేశంమాత్రం అమెరికా నుంచి సైనిక సహాయం చేసుకోరాదా అని కొందరింటున్నారనీ, ఈ విషయంలో భారతదేశానికి ఎట్టి దుర్భావనలూ లేవనీ తన స్వేచ్ఛకు ముప్పుతెచ్చే ఎట్టి సైనిక సహాయాన్ని తీసుకోదనీ అన్నారు. అమెరికా చేసే ఆర్థిక సహాయం పంగతి వేరు దానికి సైనిక సహాయానికి ఎక్కడా సంబంధంలేదు. అదేమీ కుదుపు యాచించినదికాదు. స్నేహపూర్వకంగా ఇవ్వజూపితే అది భారతంతో స్వీకరించినట్టిది. తమకు అమెరికా సైనిక సహాయం వల్ల కాశ్మీర్ సమస్య పరిష్కారం కావడం కులభిమవుతుందని వారు ప్రధాని అన్నారు. అది చాలా చిత్రమైన మాట. జాని ఆర్థం పాకిస్తాన్ తన ఆయుధ బలిమితో భారతదేశాన్ని లెదిరింప తలపోస్తూన్నమాట. కాశ్మీర్ సమస్య ఈతీరున పరిష్కారంకాదు ఈ దేశాలమధ్య సఖ్య స్నేహాలు ఏర్పడగలవని భారతదేశం విశ్వసిస్తున్నది. అమెరికా యిందుకు భంగం కలిగించేపనిని చేయదని ఆశిస్తున్నది అని ఆయన అన్నారు.

డాక్టర్ సయ్యద్ మహమ్మద్ తీర్మానాన్ని బలపరుస్తూ అమెరికా నుంచి సైనిక సహాయం స్వీకరించటానికి తమ తీవ్రపడుతున్న పాకిస్తాన్ వాయకులు చరిత్రనుంచి గుణపాఠం నేర్చుకోవాలనీ, ఈ విధంగా విదేశీ సహాయం పొందినదేశాలు తుదకు ఆ విదేశాలకే దాసోహమనే దుస్థితి పొందాయనీ అన్నారు. అమెరికా కమ్యూనిజం అంటే గల భీతితో ప్రపంచానికి చాలా ప్రయోజనం చేస్తే విధానాలు అనుసరిస్తోందనీ, కమ్యూనిజానికి సైనికసహాయం జవాబుకాదనీ అన్నారు.

ఈ తీర్మానానికి చాలా సవరణలు వచ్చాయి. అందులో ఒకట శ్రీమతి సుచేత కృపలాని యాభైమందికి నిర్బంధ సైనికశిక్షణ ఇప్పించాలని కోరుతున్నది. ఏ క్షణ విషయ నిర్ణయ సంఘసమావేశం కేరటికి వాయిదా పడింది.

దేశంలో సాంఘికార్థిక విప్లవం తేవలసిన బాధ్యత

కాంగ్రెస్‌భుజస్కంధాలపైపడిందనినెహ్రూఉద్ఘాటన

కాంగ్రెస్‌నగర్, జనవరి 21: ముప్పయి ఆరుకోట్ల జనభాగల భారతదేశంలో సాంఘికార్థిక విప్లవం తీసుకురావలసిన బ్రహ్మాండమైన బాధ్యత కాంగ్రెస్ భుజస్కంధాలపై పడింది దీనిని బాధించడానికి కాంగ్రెస్ కృతనిశ్చయమైవుంది. అని కాంగ్రెస్ అధ్యక్షుడు జవహర్లాల్ నెహ్రూ ఇవ్వాళ 59 వ కాంగ్రెస్ మహాసభ విషయ నిర్ణయసంఘ సమావేశాన్ని ఉపక్రమిస్తూ అన్నారు.

కాంగ్రెస్ లక్ష్యాలలో ఒకటైన రాజకీయ స్వాతంత్ర్యం చేకూరింది. ఇప్పుడు రెండవదైన నిరుద్యోగ, నిరుపేద కార్యాలనివార్యాలవైపు మనం పోరాడుతున్నాం. ఏ దేశ తనిఖీలోనైనా చీకటిఅనేది వస్తూనే వుంటుంది. కాని అది కలకాలం ఎన్నడూ నిలవదు. మన దేశచరిత్రలో ఎన్నో ఎత్తుపల్లాలు, దిగుళ్ళు, పోరాటాలు, సంక్షోభాలు వున్నాయి దేశచరిత్రలో కాంగ్రెస్ చరిత్రే ఎక్కువగా వుంటుంది. మనకు చీకటి రోజులు పోయాయి.

నేను మొదటిసారి 1904-లో బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ చూశాను. అప్పుడు ప్రతినిధిగా కాదు. ప్రేక్షకుడుగా నే, అప్పటి నుంచీ, ఒకసారి లోలోపల వుండీ, మరోసారి పరదేశంలో వుండీ తప్ప మిగతా అన్ని కాంగ్రెస్ మహాసభలకూ హాజరైనాను. అందుచేత నాకూ, దీనితో చిరకాల సంబంధం గల ఇతరులకూ ఈ సంస్థ అంటే అత్యంత అభిమానం వుండటం సహజం వీటన్నిటికీ మించి, కాంగ్రెస్ జాతీయ స్వాతంత్ర్యానికీ, ప్రగతికీ చిహ్నమయినందున్న మాకందరికీ అదంటే ఎక్కువ అభిమానం. ఈ సంస్థలో కొన్ని లోపాలు వుండవచ్చు అది ఎప్పుడైనా తప్పుచేసి వుండవచ్చు కాని అది ఏ సంస్థకైనా, వ్యక్తికైనా సహజమే. కాని కాంగ్రెస్ మన జాతికి జీవం వంటిది. మన స్వాతంత్ర్య పోరాట చరిత్ర ఈ సంస్థ చరిత్రేనవచ్చు.

మన దేశం స్వతంత్రం అయినప్పటి పరిస్థితి ఏమిటి? ప్రపంచం యావత్తూ ఒక గొప్ప యుద్ధంవల్ల కలిగిన ఫలితాలనుంచి ఇంకా తేరుకోలేదు. మన దేశమూ వాటినుంచి తప్పించుకోలేకపోయింది. పైగా దేశవిభజనవల్ల ప్రత్యేకించి మైన కొత్త సమస్యలు వచ్చి పడాయి. మనం ఈ చిక్కులన్నిటినీ తప్పించుకోవటమేకాక నవ భారతాన్ని నిర్మించేందుకు నుండదుకు పోతాము ఈ పురోభివృద్ధి పాథవా కార్యక్రమం శీఘ్రంగా జరిగేటట్లు చేశాం. దేశంలో వివిధ ప్రాంతాలలో నిర్మాణమవుతున్న ప్రాజెక్టులు, పరిశ్రమలూ గారాలు, తదితర పనులుచూస్తే దేశం రేపటిరోజున ఎవిధంగా వుంటుందో గ్రహించవచ్చు. ఒక గొప్ప దేశమే ఇటువంటిపనులు చేయగలదు. ఈ ప్రాజెక్టులు ఏవిధంగా నిర్మాణమవుతున్నాయో దూసి ఇతరదేశాలతో వీటిని పోల్చిచూపితే ఈ అంతరం తెలుస్తుంది. సమాజసేవా కేంద్రాలు, గ్రామ పునర్నిర్మాణ కేంద్రాలు మరి అయిదారేండ్లలో మన గ్రామసీమలరూపే మార్చివేస్తాయి. మూలమైన మార్పుతెచ్చే ఈపని నిజమైనవిప్లవం. కాంబులు వేయటం, ఇళ్ళు కట్టుపెట్టటమే విప్లవమని కొందరికి అపోహ అర్థం తెలియదన్న మాట. ఏది ఎట్లా జరిగినా ఈ మనస్వీకి అంతా విజయం కొందనట్లు దాఖలా దేశంలో నిరుద్యోగం అనేది లేకుండా పోయినప్పుడే ఇప్పుడు నిరుద్యోగం ఒక జాడ్యం వలె మన జీవితాన్ని కృంగ తీస్తోంది. దీని నిర్మూలకార్థం పంచవర్ష ప్రణాళికను పకరించేందుకు ఏర్పాట్లు జరిగాయి. మన దేశ పరిస్థితి మారిపోయింది. పాత తిరాదాలు, భావాలు తమకాలు పనికిరావు. 30 ఏండ్లక్రితం చేసినట్టి ప్రసంగాన్ని నేను ఈవాడు చేయలేను. ఇప్పుడు అది పూర్తిగా అసంగతంగా వుంటుంది. మన లో అస్పృశ్యత, మతతత్వం, కులతత్వం మొదలైన సాంఘిక దురాచారాలను తొలగించుకోవాలి. అని నెహ్రూ ప్రసంగించారు. (ఆయన ప్రసంగంలో ముగతా భాగాలను ఈ పత్రికలో విన్న మే ప్రకటించాము.)

కృష్ణా డెల్టాలో లక్ష ఎకరాలకు తుంగభద్ర నీరు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, జనవరి 22: కృష్ణా డెల్టాలో రెండవపంట పండించే విధిత్తం లక్ష ఎకరాల విస్తీర్ణానికి తప్పక గాని, పంటభూమికి తుంగభద్ర రిజర్వాయరులో ప్రస్తుతం మిగులుగా ఉన్న నీటిని, పరభరాచేసే విధిత్తం అవసరమైన తీర్పాటు చేయవలసిందిగా ఆంధ్రప్రభుత్వం చీఫ్ ఇంజనీరు (ఇరిగేషన్) కు, రెవెన్యూబోర్డుకు ఆదేశాలు పంపింది.

ఈ విషయం హాయంత్రం కొలువడిన ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడింది.

ప్ర



భారత జాతీయ కాంగ్రెస్ మహాసభ

అర్ధశతాబ్ది సంవత్సరాల మహోజ్వల చరిత్ర సమీక్ష

శ్రీ ఎ. సుబ్బారావు

భారత జాతీయ కాంగ్రెసు చరిత్ర ఒక విధమైన ఇతిహాసం. దాని 60 ఏండ్ల జీవితంలో ఎన్నో పోరాటాలు, ఎగుడుదిగుడూ ప్రవర్తిల్లాయి. ఆ చరిత్రపరిణామ విశేష క్రమ మొక విచిత్రమయింది. టూకీగా చెప్పవలసి వస్తే, భారత జాతీయ కాంగ్రెసు గాథ రాజకీయ పాధన గాథల్లో ఒక బ్రహ్మాండమైన సాధన గాథ. తన పరమలక్ష్యమైన స్వాతంత్ర్యాన్ని సాధించుటకు అది వినియోగించిన అహింసా, దౌర్బల్యరాహిత్య, సహాయ నిరాకరణ రూపమైన అతినిరాడంబరమైన విధానాన్నీ, ఇంత స్వల్పకాలంలో ఇంత త్వరగా అది సాధించిన ఆశయసిద్ధిని బట్టి చూస్తే ఏ దేశంలోనూ, ఏ వాదమూ, ఏ స్వాతంత్ర్యోద్యమంలోనూ దీనికి పాటి కనబడదు.

ఒకప్పుడు బ్రిటిషువారికి అర్జీలు జాబులు చెసుకొనే పంథాగా కాలం గడిపిన కాంగ్రెసు నేడు స్వతంత్ర భారతదేశాన్ని పరిపాలించే పరిపాలక సంస్థ అయింది. ఇంత త్వరలో, ఇంత శాంతిపద్ధతిని, ఇంత సువ్యవస్థగా ఇంతటి పరిణామాన్ని అందుకోవడం ఎవరు ఊహించగలరు? ఈ మహాజాతీయసంస్థ అండను, మహాత్మాగాంధియొక్క యితిహాస మహాజాయకుల యొక్క యుద్ధాయకత్వాన ముందుకురికిన అసంఖ్యాకులైన దేశభక్తుల అకుంఠిత దీక్ష, త్యాగము, పోరాటాల ఫలితమిది.

భారతదేశం నేడొక స్వతంత్ర దేశం. ప్రపంచ దేశాలలో అది ఒక ప్రముఖస్థాన మేర్పరచుకొన్నది. తన మహత్తిమయిన కార్యకలాపంచేత శాంతికాముక దేశంగా ఇది ఒక దివ్యమైన స్థానం రూపొందించుకొన్నది. ఈ ఘనత అంతా కలకత్తా నేపథ్యాలలోని కళ్యాణిలో నేడు 59-వ వార్షిక మహాసభ జరుపుకొంటున్న ఆ మహోన్నత సంస్థ కాంగ్రెసుదే.

ఈ మహాసంస్థ యిలా రూపొందడానికిన్ని, పెరిగి పెంపొంది ఇంతటి స్థితికి రావడానికిన్ని హాయపడి దీని అభ్యుదయ ఉద్యమంలో ఓపినంతి మటుకు పాత్రవహించిన కొద్దిమంది ఆంగ్లేయులను పేర్కొనకపోతే కాంగ్రెసు చరిత్ర పూర్తి కాజాలదు. భారతదేశంలో బ్రిటిషుసామ్రాజ్యవాదానికి ఉక్కుచట్రంగా పరిణమింపబడిన ఐ. సి. ఎస్. హోదాలో ఉండి విశ్రాంతి పుచ్చుకొన్న ఒకఆంగ్లేయుడు దేశంలోని పలువురు లిబరల్ నాయకుల పాయంతో 1885 మార్చిలో ఈ భారత జాతీయసంస్థను అసలు పింపధమంగా రూపొందించడం అతివిదూరమైన విషయం. ఆ పెద్దమనిషి పేరు ఎ. సి. హ్యూం. అప్పుడుతన కాంగ్రెసుతన వేదిక అనేకములైన రాజకీయ, ఆర్థిక విషయాలనుగురించి ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరిచే ఒకవిధమైన వేదికగా ఉంటూవచ్చింది ఆ లిబరల్ నాయకుల పెత్తనంకింద ఇది కాదాపు ఇరవై ఏండ్లు నడిచింది. వారు ఏటేటా ఒక్కొక్క కేంద్రంలో సమావేశమవుతూ, దేశంలో ఆయారోజులందు చెలరేగుతూవచ్చిన వివిధ విషయాలపైన స్వాభిప్రాయ పూర్వకమైన తీర్మానాలు చేస్తూ, దివ్యచిత్రానికి తేవలసిందిగా కోరుతూ వాటిని ప్రభుత్వానికీ, లండనులోని 'వైటుహాలు' కూ పంపుతూ వుండేవారు. అవి కేవలం పరిపాలన కొండలోని అత్యవసర కష్టనష్టాలను తిక్షణం తీర్చడానికి పరిబంధించినవి మాత్రమే అయి వుండేవి అకమ్మనిష్ఠురాలను తీర్చవలసిందిగానూ, పరిపాలనలో సంస్కరణలు తేవలసిందిగానూ కోరే రూపంలోమాత్రమే ఆ తీర్మానాలుండేవి. అంతకుమించి అందులో మరేమీ విశేషము ఉండేదికాదు.

ఆ రోజుల్లో కాంగ్రెసు ఒక వార పత్రిక వడుపుతూ వచ్చింది. దాని పేరు 'ఇండియా.' దాని ప్రచురణ స్థానం ఇంగాండు. భారతదేశ వ్యవహారాలనుగురించిన పరిజ్ఞానం ఆంగ్లేయులకు కలిగించడానికి ఒక సాధనంగా అది వినియోగపడుతూ వచ్చింది. ఆ కాలంనాటి కాంగ్రెసు తీర్మానాలు రాదపిం హా పవంపట్ల భక్తి విశ్వాసాలూ, బ్రిటిషు పార్లమెంటువాదంపట్ల పొద్దోదూరు, రాజా, రాణీలయెడల గౌరవమూ ప్రదర్శించేవిగా మాత్రమే ఉండేవి. స్వపరిపాలన అనేయం అనవాడు ఒక కలగా మాత్రం ఉండేది ప్రపంచాలన్నీ ఇంగ్లీషువారే నడిచేవి.

ఇంతలోనే బ్రిటిషు పరిపాలకులకు ఈజాతీయ సంస్థపైన అనుమానం పుట్టుకొని వచ్చింది. తిరుగుబాటు సంస్థగా ఇది రూపొందుతున్నట్లు వారు దిగులుపడజొచ్చారు. 1888 నాటికే ఈ సంస్థపైన వారికి సందేహం ఏర్పడింది. జాతి అంతా సమైక్యపడుతున్న ప్రమాదాన్ని కర్జన్ ప్రభువు పసికట్టాడు. వెంటనే ఆయన విభజించేయండంటే! జాతీయస్వాభిమానంలోనూ, స్వాతంత్ర్యవాంఛలలోనూ, సంస్కృతి పునరుజ్జీవనంలోనూ ముందువరుసనున్న బెంగాలుప్రాన్తాన్ని విభజించి పారవేయడానికి నిశ్చయించాడు. కాంగ్రెసు పరిణామచరిత్రలో ఈ బెంగాలు విభజనతో రెండవ అధ్యాయం ప్రారంభమయింది. 1908 అక్టోబరు 16 వ తేదీనాడు అమలు పరచబడిన బెంగాలు విభజన దేశీయులలో నిత్యుగగప్పిన నిస్పృహకు ప్రచ్ఛన్నంగాఉండిన ఆర్థికవైశాల్యాన్నీ, జాతీయభావాలను రెచ్చగొట్టి విజృంభింపజేసింది.

1908 మొదలు 1915 దాకా కాంగ్రెసు రాచపిహోపసంపట్ల భక్తివిశ్వాసాలకు ప్రాముఖ్యమిస్తూ, బ్రిటిషువారికి మనవులు చేసుకొంటూ, అడపాదడపా నామకార్థపు విరసనాలు మిత్ర దిస్తూవచ్చిన మతవాదుల పెత్తనంకింద ఉండేది.

అటుపిమ్మట కాంగ్రెసుసంస్థలో సంఘటనలు చకచకా నడవజొచ్చాయి. జాతీయవాదులు ప్రభుత్వంవారి దృష్టికి విపరీతంగావస్తూ, 'గారవింప' బడుతూ రాజోచ్చారు. బాలగంగాధర తిలకును రాజద్రోహ నేరంమోపి ప్రాపిక్యూటు చేసి ఆరేండ్ల ఖైదుశిక్ష విధించి, తీసుకొనిపోయి మాండలేజైలులోపడవేశారు. ఆనాటి భారత మంత్రిజాన్ మార్లే మితివాదులను మెల్లగా ప్రభుత్వపక్షం వైపు రప్పించుకున్నాడు. ఆ పందున జాతీయవాదులు కాంగ్రెసు పెత్తనాన్ని మితవాదుల చేతుల నుంచి పూర్తిగా లాగుకొన్నారు. మొదటి ప్రపంచ మహాయుద్ధ సమయానికి స్వాతంత్ర్యోద్యమం ముమ్మరానికి వచ్చింది.

సరిగా 1919 లో, అమృతసరు కాంగ్రెసు సభిలప్పుడు 'మరు దాడుమన్నా మరపురాని జలియన్ వాలాబాగు హింసాకాండ వాటకం పడిచింది అది 1919 ఏప్రిల్ 18 వ తేదీ. అది ఒక చారిత్రక మైనదినం. ఆ నాడే జనరల్ డయ్యర్, మానవత్వం బాతిగా మరచిపోయి, తమ ప్రియ జాతీయనాయకుల ఉపన్యాసాలు వినడానికి వచ్చిన అమాయకులైన నిరాయుధ ప్రజలమీద తిరుగుపమ్మా అని కిరపరంపరగా తుపాకి కాల్పులకు ఉత్తరువు చేశాడు. ఈజలియన్ వాలాహింసాకాండ దేశీయులందరి కోపతాపాలనూ మహావిజృంభితంగా రెచ్చగొట్టింది. బ్రిటిషువారి ఖిలాఫత్ నయవంచనతో ఇది మరింత పేచ్చుటిల్లిపోయింది. హింగ్రువులూ, యుసీములూ చేతులు చేతులు కలిపి పరస్పరం ఏకమయ్యారు. 1920 ఏప్రిల్ 9 వ తేదీన సహాయ నిరాకరణ మహోద్యమానికి మహాత్మాగాంధీ అంకురార్పణచేశారు. అది మొదలు కాంగ్రెసు పారత్యమూ జాతి నాయకత్వమూ ఆయనే చేపట్టి నడపజొచ్చాడు. ఈ ఉద్యమ ప్రయత్నం ప్రపంచమంతటా ఇప్పటి ప్రతిధ్వనించి బ్రిటిషు ప్రభుత్వాన్ని ఊపివేసింది.

కలకత్తా కాంగ్రెసు మహాసభలో యథావిధిగా తీర్మానం జరిగిన పిమ్మట పరిగా 1920 సెప్టెంబరులో ఈ వుద్యమం హఠాత్తుగా ఆచరణలో పెట్టబడింది. ఆ అగస్టు 15 లేదీ నాడే బాలగంగాధరతిలక్ అస్తమించడంవల్ల వుద్యమంయొక్క అధ్యర్యాన్ని గాంధీజీయే చేపట్టాడు.

నాటితో సంపూర్ణ స్వాతంత్ర్యమున్న, పూర్ణ స్వరాజ్యమున్న కాంగ్రెసు పరమ శ్రేయోలక్ష్యాయి. గాంధీజీ ఆరంభించిన ఉప్పుసత్యాగ్రహం పుణ్యమా అని లండనులో మొదటి గుండ్రని బల్లసమావేశం జరిగింది. కాని అది పూర్తిగా విఫలమయిపోయింది.

కేవలం ప్రభువు కాంగ్రెసు కార్యకర్తలప్పుడు అందరినీ సంభాషణల విముక్తిమై విడిచిపెట్టాడు. గాంధీజీని అంతిమ సంవత్సరం క్రితమే విడుదల చేశాడు. నీరూలో యథావిధిని సంభాషణలపై సంభాషణలు నడిచాయి కాని అవి యేమీ కాంగ్రెసును ప్రభుత్వానికి సమ్మిళితంగా తీసుకురాలేక పోయాయి. ఈ లోపులనే, 1945 జూలైలో, బ్రిటనులో లేబరుపక్షం అధికారానికి వచ్చింది. రాష్ట్రాసన సభలనూ, కేంద్రశాసనసభనూకూడ కొత్త ఎన్నికలు జరిపించడానికి ప్రధాని అట్లీ హుకుం జారీచేశాడు.

కాంగ్రెసు యథాప్రకారంగానే ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. కొత్త ప్రతిపాదనలు చేతిలోపెట్టుకొని క్రిప్సు మళ్లీ భారతదేశానికి వచ్చాడు. 1948 జూన్ నాటికి అధికారం భారతీయులపరం చేస్తామని చెప్పాడు. ఈ విధానాన్ని మౌంటుబాటన్ ప్రభువు 1947 జూన్ 3 వ తేదీనాటి తన విధి జనపథకంలో మరింత తొందర పరిచాడు. ముస్లింలీగుప్రతినిధులతో నడ మంత్రిపు ప్రభుత్వాల అనుభవాలతో తల బట్టకట్టిన కాంగ్రెసు విధిలేక, ఆశ్చర్యకరంగా, చివరకు దేశ విభజనకు అంగీకరించింది.

1947 ఆగస్టు 15 వ తేదీనాడు అధికారాన్ని మన దేశానికి బదలాయించారు. భారతదేశం స్వతంత్ర దేశమయింది. ఈ స్వాతంత్ర్య లబ్ధితో, శతాబ్దాన్ని ఎదుర్కొన్న మహామహా సమస్యల సెన్నిటినో కాంగ్రెసు ఎదుర్కొనవలసివచ్చింది. దేశ విభజనానంతరం ఇండియాకువచ్చిన లక్షలాది శరణార్థులకు అది పునరావాసం కల్పించింది. ఇది ఒక బ్రహ్మాండమైన కార్యం. ఇంతటి జనాభా ఈవిధంగా నలవరాకడానికిగాని, వారికి ఇంతటి పునరావాసవసతి కల్పించడానికిగాని చరిత్రలో మరి పాటియే కనబడదు.

అది సాధించిన ఘనకార్యాలలో తరువాతది 562 స్వదేశీ సంస్థానాలనూ ఒక్కదెబ్బతో భారతియూనియనులో కలిపివేయడం. అటు తరువాతది దేశానికి ఒక స్వతంత్రమైన రాజ్యాంగాన్ని నిర్మించి, భారత దేశాన్ని సర్వతంత్ర స్వతంత్ర ప్రతిపత్తిగల దేశంగా ప్రకటించడం.

రిపబ్లికు ప్రకటన అనంతరం, మూతన రాజ్యాంగం మేరకు తొట్టతొలి ఎన్నికలు జరిగాయి. ఇంతటి మహా ఎన్నికలు ఏ దేశంలోనూ, ఎప్పుడూ జరిగిందిలేదు. ఈ ఎన్నికలలోకూడ కాంగ్రెసు యథా ప్రకారం జేగీయ మానపైన జయం సంపాదించి అధికారాన్ని అధిష్ఠించింది.

ప్రజా బాహుళ్యం యొక్క మనస్సూ రిపైన సమ్మతితో ఈ విధంగా రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ అధికారానికి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం మన మహా ప్రధానీ, కాంగ్రెసు అధినేత అయిన పెహ్రూ వాయకత్వాన దేశాన్ని సుభిక్షంగానూ, భాగ్య భోగాలతో సర్వ సంపన్నంగానూ చేయడానికిగాను జాతి అభ్యుదయ కార్యక్రమాల సెన్నిటినో చేపట్టి దిగ్విజయంగా సాధించుకొంటూ వస్తున్నది.

జాతీయ విప్లవానికి జన్మస్థానం-కలకత్తా

కలకత్తాకు 85 సంవత్సరాల క్రితం జాతి పారిజాతిక కేంద్రమైన కళ్యాణిలో జరుగుతున్న 59 వ జాతీయ కాంగ్రెసు మహాసభలు, కాంగ్రెసు సంస్థ చరిత్రలోనే విశిష్టస్థానాన్ని ఆక్రమించనున్నది. జాతీయోద్యమానికీ, విప్లవానికీ పుట్టినిల్లయిన బెంగాలులో ఎంతో కాలం గడిచినతిర్వాత కొంగొత్త వాతావరణంలో భారతదేశం సర్వ స్వతంత్రమైన తర్వాత ఈ మహాసభలు జరుగుతోంది. జాతీయ పోరాటంలో బెంగాల్ ప్రముఖపాత్రను వహించింది. వందలాది బెంగాల్ దేశభక్తులను బలిఇవ్వడమే కాకుండా, జాతీయగీతాన్ని దేశానికి అందజేసింది.

అమెరికా-పాకిస్థాన్ సైనిక సంధి విషయంలో, ప్రజలను ఆందోళనపరచుచున్న భాషారాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమస్య విషయంలో, పంచవర్ష ప్రణాళిక, నిరుద్యోగసమస్యలదృష్ట్యా దేశీయ ఆర్థికవ్యవస్థ విషయంలోనూ కల్యాణి కాంగ్రెసు వాస్తవికదృష్టితో జాతీయసమస్యల పరిష్కారానికి నాయకత్వానికి తగినవిధంగా పూనుకోవలసి ఉంది.

చరిత్రలో ప్రముఖఘట్టం

రచయిత డా॥ కే. వీ.ఎస్.రావు

జరిగినస్థలంలోనే ఈ మహాసభ జరగటం చెప్పుకోదగ్గ విశేషాలతో చిహ్నించకోగలదని భావించవచ్చును. ఒకానొకప్పుడు కలకత్తాలోనే కొందరు ఇంగ్లీషు పర్యటకుల అవాంతర పరిస్థితులను వివరిస్తూ గీతాంతమును, కాలువిక్రమేణీ పాత్రుడ్యాన్ని స్థాపించి 150 సంవత్సరాలపైగా దేశాన్ని తమ పాలించటం జరిగింది. అట్టి బెంగాల్ లో దేశభక్తిపూరితులైన యువకతరుణులు పాటుదార్లు పాత్రుడ్యాన్ని ఉత్రూతిలాగించారు. నేతాజీ సుభాషుచంద్రబోసు జీవితం అందుకు ప్రబలతార్కాణం. 1888 లో తూర్పు ఇండియా కంపెనీ విజెంటు జాబ్ ఛార్నాక్ మొగలాయీల బెంగాల్ విజయంతో తట్టుకోలేక, అక్కడ ఆఫీసు మూతవేసుకునే తుదాసుకు చేరాడు. రెండేళ్లే అనంతరం, ఔరంగజేబు తాజడివృష్టిలో విడుకువిధార్ నాగ్ మరితిగి 1690 లో కలకత్తాకు రమ్మని కెం

(5 వ పేజీ చూడండి)

అధికరంగంలో ఆచార్యభావే సాధిస్తున్న అపూర్వ విప్లవం

రచన: కాసిమీర్ లీ జ్యూనె

వర్తమాన కాలంలో ఆర్థిక రంగంలో రక్తపాత రహిత విప్లవాన్ని తేవటానికి ఆచార్యవినోబాభావే భూదాన యజ్ఞమనే ఒక మహత్తర సాధనం అయింది. స్వతంత్ర భారతాన్ని ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యలలో భూసంస్కరణ అతి ప్రధానమైనది. లక్షలాది భూరహితులే వీరలకు భూములను కలుగజేయటం ఘట్టకాపరి త్యాగాధ్యమయే పరికాదు. కలిగిన భూస్వాములనుండి కాపరిత్యాగ, హింసాప్రాతిపదికగా భూములను లాగుకోకుండ, శాంతియుత అహింసామార్గాన భూములను దీనప్రజానీకానికి సమానంగా పంచాలనే మహాదాశయంతో వినోబాభావే ఉద్యమానికి ఉపక్రమించారు. ఈ లక్ష్యసిద్ధికై మనస్సును ఒప్పించి, అదనంగా ఉండే భూములను తెమంతటా తామే దానం చేసేటట్లు చేయటానికి గాంధేయ విధానాలను అనుసరిస్తున్నారు. ఉత్తర హిందూస్థానంలోని గ్రామాలలో ఆయన పర్యటన పరిస్థితులను ఇస్తున్నది.

హైదరాబాద్ సంస్థానంలో కమ్యూనిస్టుపార్టీకి ఆటపట్టయిన తెలంగాణాలో పాదచారియై ఆచార్య వినోబాభావే పర్యటించినప్పుడు, ప్రపంచంలోని పత్రికలు ప్రముఖంగా ఆ వార్తలను ప్రచురించటం జరిగింది. మహత్తర లక్ష్య సాధనలో విజయలక్ష్మిని సాధిస్తున్నా, ఆధ్యాత్మిక సంపత్తిలో అగ్రగామి అయినా, అదర్శసాధనలో తనకో సహకరించే బక్షులకొద్దిమందితో పేదరాడంబరంగా జీవితం గడుపుతూ ఉంటారు. తెలు, ప్రతిష్ఠలకు తిరస్కరాలాడని మన తత్వం.

అరవై ఏడు ఏళ్లు ఉన్నా, వేలాది పైళ్లు కాలిపడకనుపోయి తాను మన పైన సమ్మిళిత ఉద్యమానికై దృఢవిశ్వాసంతో అశాభావంతో అవిరళ కృషి సాగిస్తున్నారు. వాస్తవానికి, ఒక సామాన్యజీవిగా జీవిస్తూ, ఉదాత్తమైన భావ సంపత్తిగల వ్యక్తిలాగా పని చేయటమే ఆయన ప్రత్యేకత. తెలంగాణా, ఉత్తర హిందూస్థాన్‌లలోని బీదరైతాంగం, ఆయనను చుట్టూమూగి రామావతారంగా కొలవటం జరిగింది. ఉపనిషత్తులను తుణంగా చదివి వంటపట్టించుకున్న ప్రజానిధి. కన్నడం, తెలుగువంటి ఆనేక దేశభాషలను మాట్లాడగలవ్యక్తి. ఆయనకుగల విజ్ఞాన సంపత్తి కారణంగా ఆనేక పార్టులు గాంధీజీ ఆయనతో సంప్రదించేవారు. ఆధ్యాత్మిక, విజ్ఞాన సంపత్తులను వినియోగించుకుని మానవ్యపామరుని రంజింపచేసే విధంగా ఆయన ప్రసంగించటం కద్దు. తెలంగాణా, తదితర ప్రాంతాలలో ఆయన విజయాన్ని సాధించటానికి యిదే మూలకారణం. మితభాషి ఆయనతెలి తూచిమాట్లాడుచు బోధిస్తూ ఉండేదట ఎంతో అవసరమయితేకాని, పెదవిమెదపటంజరుగదు. సుపుంగా పలకటం, సామాన్య బుద్ధి కుశలితగలవారికైనా అందుబాటులో ఉండేటట్లు వాక్యాలను కూర్చుట పరచటం ఆయనకు పరిపాటే. భూదేశ కైలులో కే. శే పేస్‌సరుకుకి భిన్నవద్దితను గురించి నోట్సు చెప్పేవారు. ఆ ప్రసంగాలన్నీ ఒకపంపుటిగా పేస్ సరుయే ప్రచురిస్తే, అదొక మహత్తర కావ్యంగా తయారైంది.

వినోబాజీ గ్రంథపఠనపట్ల విముఖులే, ఆధ్యాత్మికకేసుల సాధనకై భిన్నదర్శనాలు, బుద్ధికుశలత శక్తులను యాక్టివ్ జామెట్రీనీ, విజ్ఞానార్థనకు యాపాక్ కథలనూ మాత్రమే చదువుతూ ఉంటారు. జీవనగమనాన్ని పరిదిద్దుకోటానికి, ఉద్యమ విజయసాధనకూ ఈ యూడు ఉద్గ్రంథాలే ఆయనకు ఉపకరిస్తున్నాయి. గాలిలో మేడలకట్టుకుపోవే స్వభావంకాదు కష్టాలు కలకాలం కాపురంచేసే అభాగ్యుల ఉద్ధరణకై తిమాలాలాడే మార్గదర్శి దయం, సున్నితబుద్ధికుశలత, ప్రశాంతి చిత్తం, మూర్తిమత్తే ఆయనకు ఉన్నాయి.

వినోబాజీ బాల్యదశ, పుట్టుపూర్వోత్తరాలనుగురించి అంతగా తెలియదు బరోడా ఆయన జన్మస్థలం. అన్నదమ్ముల సమ్మిళితలో ఆయన ఒకరు. ఆయన తండ్రి ప్రభుత్వోద్యోగి. లోకమాన్య తిలక్ అనుచరుడు. ఆయనసోదరులు కూడా ఆశ్రమాలలో ఉంటూ "నిర్మాణ కార్యక్రమ నిర్వాహకులు"గా కాలం గడుపుతున్నారు.

వినోబాజీ విద్యార్థిదశలో విరివిగా పుస్తకాలు చదివేవారు. ఒకవాడు ఒకరు సంస్కృతాన్ని అభ్యసించి, ఉపనిషత్తు వేదాంతాన్ని ఆకళింపు చేసుకోమనిసలహానిచ్చారు. సంస్కృతాన్ని అభ్యసించారు. సంస్కృతి బాజ్యయంలో పాటకాలు ప్రాధాన్యతను వహించినవని ఆయనకు చెప్పారట. "వాకు ఉపనిషత్తులమీద అభిరుచిపెంచు. వాకు పాటకాలువద్దు" అని వినోబా చెప్పారు. స్వాతంత్ర్య సమరంలో "ఇండియాయుండే వైదొలగి పొండి" ఉద్యమంలో పాలొన్నారు. ప్రజలు ఆయన్ని హేళన చేసేవారు. ఆయన్ని అరెస్టు చేశారు. జైలులో ఎంతో జీవితాన్నభవాన్ని గడించారు.

తెలంగాణాలోని రైతాంగాన్ని ఎలా వినోబా ఆకర్షించగలిగారు? దేశప్రశ్న. కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని తుడ తప్పకుండా విశ్వసించేవారు కూడా, ఆయన ప్రతిభకు తూర్పాన్ని చెలిబుచ్చారు. "మనుష్యార్థులా మానవత్వం" ఆయనలో ఒట్టి పడటమే దీనికి కారణం. పేరు, ప్రతిష్ఠలు, అధికారం, కాంచనాలను కాంక్షించకపోవడం, టాలస్టాయ్‌లాగా జవహర్‌లాల్ బజాజ్ యిచ్చిన కొద్ది ప్రదేశంలో నివసిస్తున్న త్యాగి ప్రజల మన సత్తత్వాలను ఆకళింపు చేసుకుని, మెలగగల నేర్పరి. ప్రజలతో ఎలా మాట్లాడాలి, ఎలా వారి హృదయాలను ఆకర్షించాలి అనే విషయాలలో సిద్ధహస్తుడు.

ఆధ్యాత్మికతే లేక ఆయన ప్రతిభకు పన్నిన తెచ్చిందన్నమాట నిజం కాని, వినోబాజీ, నిర్దుష్టమైన దూరదృష్టితో, ఆధ్యాత్మిక శక్తిని మేళవించారు. వినోబా విప్రకోణాన్ని ప్రజలకి బాటిలిస్- అని చేబుతుంది.

తెలుగుతెలంగాణా గ్రామాలకు వినోబాజీ ప్రబోధించారు. కమ్యూనిస్టులు మార్క్సిజం నుంచి వారు భయవిముక్తులయారు. భూస్వాములనూ, జమీందార్లనూ కలుసుకుని భూమిరాక్షిద్యం చేయలేకపోతుం, భూములకు ఎందుకు ప్రాకులాడుతారుకి పాంథిక విప్లవం వస్తుందనీ, ప్రభుత్వము, కమ్యూనిస్టు దౌర్జన్యదాడులు మీ భూములను లాక్కుంటారనీ మీకు తెలిసే ఉంటుంది. ఈ స్థితిలో, బీదలకు మీ భూములను ఎందుకు ఉచితంగా ఇవ్వరాదు? ఇది విజ్ఞత గలదని" అని చెప్పారు.

వినోబాజీ జమీందార్లకు తాము బ్రహ్మణుడనని, దైవాంశ సంభూతుడైన వామనునిలాగా మూడడుగుల నేలకై అర్థిస్తున్నామని చెప్పారు. నేలాడి ఎకరాలను ఇచ్చారు. దానపత్రాలు, దస్తావేజులను తయారుచేయటం జరిగింది. హైదరాబాద్ ప్రభుత్వంకోర్టు ఫీజు రిమిషన్ ఇచ్చి తోడ్పడింది. వినోబాజీ చాలా చతురుడు, ఎంతో తెలివికల వాయనూ అతనివి ముగ్ధుల్ని పుచ్చలేరు.

మానవసేవ దృష్టితోనే వినోబాజీ జీవిస్తూ ఉన్నారు. మానవ మనస్తత్వశాస్త్రంలో ప్రవీణులు. దానిని ఆచరణలో పెట్టడంలో సుసాధ్యమైన విధానాలను అనుసరిస్తారు. దేశంలోలూలా ఆయన ప్రబోధించారు. ప్రజలహృదయాలను స్పృశించగలిగారు. యావత్ దేశము - కాదూ ప్రపంచమంతా ఆయన ఉద్యమం పట్ల పరిశీలిస్తూ ఉంది. ఏదేశంలో ప్రేమమార్గాన, మనఃపరివర్తనద్వారా బీదలకు భూములు సంపాదించటం జరుగలేదు. ఇతరులు సాధించలేనిది, వినోబాజీ విధానం ద్వారా విజయాన్ని పొందటం తథ్యం.

(ఐ. పి. ఎస్.)

అణుశక్తి సబ్మరీన్ జలావతరణం

గ్రోటన్, జనవరి 21: ప్రపంచంలో అణుశక్తితో పని చేయగల మొట్టమొదటి సబ్మరీన్ నేడిక్కడ జలప్రవేశం చేయించబడ్డది. బిపిన్ హోవర్ భార్య మేరీ బిపిన్ హోవర్ దానికి నాటిలస్- అని పేరు పెట్టింది.

కావలెను

విజయవాడలోని ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘ కార్యాలయములో పనిచేయుటకు హిందీలో విశారద, తెలుగు పార్టు హ్యాండు, తెలుగు టైపు స్వాధీనము వారు కావలెను. దరఖాస్తులు కార్యదర్శి పేర పంపుకొనవలెను.

వేలము నోటీసు

ది 1-4-1954 మొదలు ది 31-3-1955 అఖరు వరకు ఒక సంవత్సరమునకు పశ్చిమగోదావరి జిల్లాబోర్డు యాజమాన్యమున గల, రేవులవద్దను, సరకులలోను, సుంకములు వసూలుచేయు హక్కులను ది 3-2-1954 తేదీ మొదలు 16-2-1954 తేదీ అఖరువరకు, బహిరంగముగా వేలము చేయబడునని ఇందుమూలముగా ప్రచురణ చేయడమైనది. పాటపాడ దలచుకొన్నవారు, వివరములు తమ జిల్లాలోని హైదేవు ఆఫీసులలో ఇంజనీర్లు ఆఫీసులలో గాని, లోకల్ ఫండు ఇన్స్పెక్టర్ల ఆఫీసులలో గాని, జిల్లాబోర్డు ఆఫీసులో గాని తెలుసుకొనవచ్చును.

జి. వెంకటస్వామినాయుడు,
స్పెషలాఫీసరు.
పశ్చిమగోదావరిజిల్లాబోర్డు ఆఫీసు,
ఏలూరు - ది 19-1-1954.

మద్రాసు, స్మాల్ కాజెస్ కోర్టు

వాజ్ నెం. 8739/1953

వాదులు: కిశన్ చంద్ తల్వాని (ఇండియా) లిమిటెడ్.

ప్రతివాదులు: మెస్సర్సు జి.వి. వెంకట రామచెట్టి & మరి ముగ్గురు.

శ్రీయుం. వి. కృష్ణయ్యచెట్టికి (1 ప్రతివాది) 77/7, వైద్యవేలన్, చిత్తూరు.

విక్రయించవలసిన సామగ్రి విలువ వాణిజ్యపరమైన రు. 941-3-3, ఖర్చులకు వాణిజ్యపరమైన వడ్డీ 2.వ జడ్జి ఎదుట 30-1-54 తేదీ 11 గం. లకు విచారణకై వాయిదా వేయబడినది.

టి. మునిస్వామి రెడ్డి,
వాదుల అడ్వకేటు, మద్రాసు, 21-1-54.

కావలెను

పులకు మరియు కిల్కు వస్త్రములు, కాల్వలకు అర్డర్లు బుక్కు చేయుటకు ఏజెంట్లు కావలెను. అనుకూలమైన షరతులు. Bharat Knitting Works, Ludhiana (Pb.)

అప్పు లేదని షరతులపై ఇవ్వబడును ఇంగ్లీషులో మీఅవసరము వెంటనే వ్రాయండి Sri G. S. MONGA, 15/2, Jawahar Nagar, Goregaon, Bombay.

మద్రాసు రేసులు
1953-54
(యస్.బి.టి.సి. రేసింగ్ యాత్రప్రకారం)
శీతాకాల సమావేశము
శనివారము - 23 జనవరి 1954
"ట్రేడ్సు" కప్పు
మంగళవారము-26 జనవరి 1954
"ఇండియన్ రివర్బిక్" కప్పు

ఇండియన్ బ్యాంక్ లి॥
(స్థాపితం: 1907)
హెడ్ ఆఫీసు: వార్డు వీర్‌రోడ్డు మద్రాసు-1.
లోకల్ ఆఫీసులు
ఎస్ప్లనేడ్, సౌకార్ పేట, ఎగ్మూరు, పెట్ పేట్, తిరువళిక్కేణి, మౌంట్ రోడ్డు, రాయపేట, మైలాపూరు, గాంధీనగర్, త్యాగరాయనగర్, పరశువాకం, పెరియమెట్టు, రాయపురం & తాంబరం (సబర్బన్) దక్షిణ ఇండియా యందంతటనూ, బొంబాయి, న్యూఢిల్లీలోను బ్రాంచీలు, సబ్ ఆఫీసులు గలవు.

మూలధనము
అనుమతి పొందినది రు. 1,00,00,000
చందా వేసినది రు. 72,00,000
చెల్లించినది రు. 57,80,000
రిజర్వు & ఇతర ఫండ్సు రు. 76,00,000
డిపాజిట్లు (31-12-53 న) రు. 21.85 కోట్లు

అన్ని రకములైన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును.

యస్. గోపాల అయ్యర్,
(No. 1.) సెక్రటరీ.

పాకిస్తానుకు సహాయం

అమెరికా తన అభిప్రాయాన్ని బ్రిటన్‌కు తెలియపర్చిందట

లండన్, జనవరి 20: పాకిస్తానుకు తాను సహాయంచేసే విషయమై తన అభిప్రాయాన్ని అమెరికా బ్రిటన్ ప్రభుత్వానికి తెలియపర్చిందని విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ ఇవ్వాళ కామన్స్‌లో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ఇదివరలో పాకిస్తాన్ పర్యటనలో వుండిన, జనరల్ సర్ డగ్లస్ గ్రేసీ కరాచీనుంచి జనవరి "డాన్" పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ పాకిస్తానుకు అమెరికా సహాయం చేయటాన్ని గట్టిగా బలపర్చారు. తన సహాయం బాహుళ్యంగా జరగాలనీ, చేలామంటే చేలమన్నట్లు కాదనీ అంటూ పాకిస్తాన్ బలిష్ఠమై వుండటం అంటే ఈ ప్రాంతంలో శాంతి వుండటమన్నమాట అన్నారు.

అఖిల హైదరాబాదు హిందీ సమ్మేళనం

ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా స్వామీజీ ఎన్నిక

హైదరాబాదు, జనవరి 20: ఫిబ్రవరి 13, 14 తేదీల్లో జరగనున్న అఖిల హైదరాబాదు హిందీ ప్రచార సమ్మేళనానికి, ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొనుటకై నిన్న కాయంత్రం డాక్టరు జి. యస్. మేల్కోటేగారి భవనంలో హిందీఅభిమానుల సమావేశం జరిగింది. స్వామి రామానంద తీర్థగారు అధ్యక్షతవహించారు. సమ్మేళనాన్ని జయప్రదంగా జరిపించుటకు అవసరమైన ప్రణాళికలు చర్చింపబడినవి.

ఆహ్వాన సంఘానికి అధ్యక్షులుగా స్వామి రామానంద తీర్థగారున్ను, సహాయ కార్యదర్శిగా డాక్టరు మేల్కోటేగారున్ను, సహాయ కార్యదర్శులుగా విరధీచంద్ వాజపేయి, వేమూరి అంజనేయ శర్మగార్లున్ను ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. డాక్టరు చెన్నారెడ్డి, అప్పారావు గణముఖీ, రామకృష్ణ భూత్, జానుదేవ నాయక్, బి. కైధరీ మొదలైన ప్రముఖులతో ఆహ్వాన సంఘ కార్యవర్గం ఎన్నుకోబడింది.

ఈ సమ్మేళనానికి బి. బి. కేస్కర్ గారు ప్రారంభోత్సవం జరుపుతారు. శ్రీ దత్తోపాంత పోద్దార్ అధ్యక్షతవహిస్తారు. బహిరంగ సమ్మేళనానికి సూటూరి సత్యనారాయణగారు అధ్యక్షతవహిస్తారు.

గద్వాలలో స్థిరాస్తి తరలింపుపై పన్ను

హైదరాబాదు, జనవరి 19:— హైదరాబాదు మునిసిపల్, బొనుకమిటీల చట్టం (1951) ప్రకారం పంచ్రమించిన అధికారాలను పురస్కరించుకొని, సదరు చట్టం 99 సెక్షనుయొక్క, 7 ఉపసెక్షనుల ప్రకారం గద్వాల సిటీ మునిసిపాలిటీ పరిహద్దులలో 100 నుంచి 2 రూ.ల చొప్పున స్థిరాస్తీ తరలింపుపై పన్ను విధించుటకు రాజప్రముఖ్ ఆమోదించారు.

అనార్కలి నాటక ప్రదర్శనం

మదనాపు, జనవరి 19: "సర్ త్యాగరాయ కళాశాల లలితకళా సమితి అధ్వర్యాన జరుపబడుతున్న సంస్కృతివారోత్సవాల సందర్భంలో శనివారం సాయంకాలం 6 గంటలకు కళాశాల ఆంధ్రవిద్యార్థులచే 'అనార్కలి' అను నాటకము త్యాగరాయ కళామండపములో ప్రదర్శింపబడింది. న్యాయమూర్తులు శ్రీ పి. చళ్లారెడ్డిగారు అధ్యక్షతవహించారు. కళాశాల అధికారవర్గ సభ్యులైన శ్రీ పమ్మి రామస్వామిశాస్త్రిగారు శ్రీ చంద్రారెడ్డిగారికి స్వాగతవచనాలు పలుకుతూ కళాశాలాంధ్ర విద్యార్థుల సేవను కృషిని కొనియాడారు. శ్రీ తిమ్మప్పజ్జల కోదండరామయ్యగారు నాటక ప్రదర్శన నిర్వహణంలో తొడ్పడిన మిత్రులకు ధన్యవాదాలు సమర్పించారు.

ఈ నాటకంలో రామచంద్రన్, నారాయణ, భవాని, ఎ. వి. చంద్రన్, రాధామణి, టి. శ్రీహరి, కానియల్ మైకేల్, కె. యస్. లక్ష్మీనరసింహారావు, విరామద్దీను, కె. యస్. చంద్రమౌళీశ్వరరావు మున్నగు విద్యార్థులు, యితరులూ పాల్గొన్నారు. ఆచార్య హరీనాథ్‌గారి ఆధ్వర్యంలో శ్రీ హరిశ్చంద్రరావుగారి దర్శకత్వంతో నాటక ప్రదర్శనం జయప్రదంగా ముగిసింది."

ఎస్టేట్ల రద్దువిచారణ సంఘం

విజయవాడ, జనవరి 19: ఎస్టేట్ల రద్దు విచారణ సంఘం ఫిబ్రవరినెలలో యీ దిగువ కార్యక్రమం ప్రకారం ఆయాచోట్ల విచారణలు జరుపుతారు ఫిబ్రవరి 1 నుండి 4, 10, 11, 18, 19 27 తేదీలు విజయనగరం 6 నుండి 8 వరకూ కాకినాడ 13 నుండి 16 ఏలూరు 22 నుండి 25 వరకూ మచిలీపట్నం.

ఖైదీలకు జైళ్లసౌకర్యం

ఈ 25 న ఆంధ్ర మైసూరు ప్రభుత్వాల సమాలోచనలు

కర్నూలు, జనవరి 21: ఆంధ్ర ఖైదీలకు మైసూరు సంస్థాన ప్రాంతంలో జైళ్లు సౌకర్యం కల్పించే విషయమై చర్చించే నిమిత్తం యీ నెల 25 న, ఆంధ్ర మైసూరు ప్రభుత్వాల ప్రతినిధులు కర్నూలులో సమావేశం కానున్నారని చీఫ్ సెక్రటరీ పుల్లారెడ్డిగారు నేడు పత్రికా విలేకరులతో చెప్పారు. మైసూరు ప్రాంతంలోని జైళ్లలో ఆంధ్ర ఖైదీలకు సౌకర్యం కల్పించాలని ఆంధ్రరాష్ట్ర నిర్మాణ చట్టంలో కోరి పేర్కొనబడింది.

ఈ సమావేశములో మైసూరు ప్రభుత్వం తరఫున మైసూరు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, ఆర్థికశాఖ కార్యదర్శి, బళ్లారి కలెక్టరు, ఆంధ్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆర్థిక, న్యాయశాఖల కార్యదర్శులు జైళ్ల ఇన్స్పెక్టరు జనరల్ పాల్గొంటారు.

ఆంధ్రలో రెడ్‌క్రాస్ శాఖల ఏర్పాటు

కర్నూలు, జనవరి 21: ఆంధ్ర దేశంలో రెడ్ క్రాస్, సెంట్ జాన్ అంబులెన్స్, గిల్డ్ ఆఫ్ సర్వీసు సంఘాల శాఖలను ఏర్పాటుచేయుటకు గాను యీ నెల 23, 24 తేదీలలో యిక్కడి కాజభవనంలో ఒక సమావేశం జరుగుతుంది. స్వ. వి.

సత్తెనపల్లి తాలూకా భట్టరాజ సంఘం

సత్తెనపల్లి, జనవరి 19: శనివారము మధ్యాహ్నము 1 గంటకు శ్రీ సూర్యా టాకీసులో (శ్రీ పి.వి. నారాయణరాజు, (అడ్వకేటు, కడప,) గారి అధ్యక్షతన సత్తెనపల్లి తాలూకా భట్టరాజసంఘ నిర్మాణసభ జరిగినది. శ్రీ పి. సత్యనారాయణరాజుగారి ప్రార్థనాపంతరము, శ్రీ చల్లగాలి మంగరాజుగారు సభను ప్రారంభిస్తు సంఘ ముఖ్యోద్దేశ్యములు, యితరవరకు రాష్ట్రసంఘము చేసిన కృషివివరించి వివరించారు. తిరుపతి శ్రీ పి. సత్యనారాయణరాజు, చక్రాల తిరుపతిరాజు, సుబ్బరాజు, డాక్టరు డి. పింహాద్రిరాజుగార్లు మాట్లాడుతూ సంఘములద్వారా సాధించుకోగల వివిధ పదుపాయములు, వివరించారు. శ్రీ గాదిరాజు రామకృష్ణరాజుగారి తీర్మాన సమర్పణముతో సభముగిసినది. సభలో యీ క్రింది కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకోబడెను:

అధ్యక్షులు:- బాహాటం వరకింహరాజుగారు. ఉపాధ్యక్షులు:- పి. సత్యనారాయణరాజుగారు. కార్యదర్శి:- దిగళ్ళ నాగరాజుగారు. సహాయకార్యదర్శి:- బాహాటం సేద వరకింహరాజుగారు. కోశాధికారి:- దిగళ్ళ భద్రిరాజుగారు. సభ్యులు:- శ్రీయుతులు పరికొండహనుమంతరాజు, పరికొండ వెంకటకృష్ణరాజు, పరికొండపర్యనారాయణరాజు, చక్రవరం పంకట్రామరాజు, గాధిరాజు గోపాలకృష్ణంరాజు, పరికొండ కోటి సూర్యంరాజుగార్లు.

యీ సంఘము గుంటూరుజిల్లా సంఘమునకు అనుబంధ సంస్థగా చేరుటకు ఏకగ్రీవముగా తీర్మానించటమైనది. (స్వ. వి.)

న్యాయశాఖామంత్రికి గుంటూరు ప్రముఖుల స్వాగతం

గుంటూరు, జనవరి 20: ఆంధ్ర రాష్ట్ర, ఆర్థిక, న్యాయశాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు గత రాత్రి మచిలీపట్టణంనుండి కర్నూలు వెళ్ళారు. వారికి గుంటూరుస్టేషనులో పలువురు స్వాగతమిచ్చి పుష్పమాలాలంకృతుల జేశారు. శ్రీయుతులు జి. వి. పున్నయ్యశాస్త్రి, టి. అమృతరావు, జె. రామలింగయ్య, యస్. పాకీసోమయాజులు, కురుగంటి సీతారామయ్య, పుల్లాభోట్ల సీతారామయ్యయం. హనుమంతరావు మొదలగు వారసేకులు విశ్వనాథంగారిని కలిసి మాటాడారు.

స్వామి సీతారాంగారు శ్రీ ప్రకాశం పంతులుగారి కివ్వబడిన పింఛనుగా కొన్ని ఆయుర్వేద ఔషధములు ఒక స్నేహితునిద్వారా విశ్వనాథంగారికి అందజేశారు.

శ్రీ జె. రామలింగయ్యగారు దేవాలయ భూములను వీదలకు ఇండ్లస్థలములకు గాను యిప్పించవలసిందిగా కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

కారదానిషేధం విషయమై కొందరు మిత్రులు శ్రీ విశ్వనాథంగారితో సంప్రతించారు. కొందరు భూములను రాజకీయ బాధితులకు పట్టాలివ్వటం విషయం కొందరు శ్రీ విశ్వనాథంగారికి విన్నవించారు. మూడ్రోజుల పర్యటనంతా అటవీప్రాంతంలో రాజకీయ బాధితులకిచ్చిన భూమి విషయం కొందరు శ్రీ విశ్వనాథంగారికి వివరించారు.

తిరువళ్ళూరు బ్రహ్మోత్సవం

తిరువళ్ళూరు, జనవరి 18: తిరువళ్ళూరు బ్రహ్మోత్సవం ఈనెల 29 వ ప్రారంభమగును. ఈనెల 31 వ గరుడ ఉత్సవం జరుగుతుంది. ఫిబ్రవరి 4-వ రథోత్సవం జరుగును. ఈ సం॥ రథం పూర్తిగా పునర్నిర్మించబడినది క్రొత్తదనములు, చిత్రములచే అలంకరింపబడినది. వాహనములకు క్రొత్తగా రంగు వేయబడినది. ఉత్సవం చాలా వైభవంగా జరుగుతుంది.

కమ్యూనిస్టులను బలపరచవద్దు

బందరులో అసెంబ్లీ డిప్యూటి స్పీకరు విజ్ఞప్తి

బందరు, జనవరి 19: ఆంధ్ర అసెంబ్లీ డిప్యూటీస్పీకరు కమల సూర్యచంద్రరావుగారు శుక్రవారం సాయంకాలము స్థానిక మునిసిపలుపార్కులో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ కమ్యూనిస్టులను ప్రజలు బలపరచరాదని విజ్ఞప్తిచేశారు. సభకు విష్ణుకోటరామచంద్రరావుగారు అధ్యక్షతవహించారు. సభనుద్దేశించి పాటి రామకోటీశ్వరరావుగారు పోషిస్తున్నపార్టీ ప్రణాళికలకు, కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికలకుగల తారతమ్యం విపులీకరించి కమ్యూనిస్టులు చేసిన ప్రగల్భాలను ప్రజలు మోసపోకూడదని, కమ్యూనిస్టుల పరిపాలనలో రక్తపాతముతప్ప మరేమీయుండదనీ హెచ్చరించారు పోషలిస్టుపార్టీని బలపరచాలనీయు ప్రజలను హెచ్చరించిరి.

శ్రీ సూర్యచంద్రరావుగారుఉపన్యసించుతూ, పూర్వం మద్రాసురాష్ట్రములో శ్రీయుతులు టి. విశ్వనాథం, టి. ప్రకాశంగారలు మద్యపాననిషేధ చట్టము, ప్రాథమిక విద్యానిర్బంధం మొదలగువాటిపై ప్రభుత్వ వ్యతిరేకులుగాయుండి, వాటిపైనే ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంకు అండగా ఏర్పడుకు నిల్చారనే ప్రశ్నకు జవాబుగా ఉదరామరాష్ట్రంలో పార్టీరిత్యాదుడు ఎదిరించారు. ఇచ్చట వారు అధికారంలో యుండుట తిలక్షించి, ప్రభుత్వము అమలులోయుంచాలన్న ఆశతో ఆంధ్రలో ప్రభుత్వానికి హాంగుదారులుగాయున్నారని" చెప్పారు.

ఏదీ ఎటులున్నను ప్రజలు కమ్యూనిస్టులతో దోహదము చేయుటకన్న కాంగ్రెసుకు దోహదము చేయుట మంచిదను అభిప్రాయము బలిబుచ్చారు.

సభకు పూర్వము సూర్యచంద్రరావుగారు దేశాయిపేటలో శ్రీ పాట్టి శ్రీరాములుగారి విగ్రహమును ఆవిష్కరించారు. ఈసభకు వందిపాడి కొంబయిరావుగారు అధ్యక్షతవహించారు. (స్వ. వి.)

తణుకు తాలూకా హరిజన క్రైస్తవ సంఘం

తణుకు, జనవరి 19: ఈ తాలూకా హరిజన క్రైస్తవ మహాసభ 16 వ తేదీన శ్రీ అయితిళ్లి సూర్యనారాయణ సిద్ధాంతిగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ యర్రమిల్లి వరకింహ్యరావుగారు మహాసభను ప్రారంభిస్తూ దుష్టేచ్ఛాశీ భూమిపై హక్కుండాలని అన్నారు. శ్రీయుతులు శివి రాజారావు, డాక్టరు గాజేపల్లి సూర్యనారాయణ, అయ్యగారి వీరేశ్వరరావు, జి. కృపలాసీగారు మాతిజాంధ్ర ప్రభుత్వాన్ని బలపర్చ బలశివదిగా ఉద్బోధించి దాదాపు అన్ని పార్టీలు అంగీకరించిన మద్యనిషేధాన్ని రద్దుపర్చి ప్రభుత్వాదాయాన్ని పాడైపోవ నిర్మించబలశివదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

అవంతిపురం తాలూకా హరిజన క్రైస్తవ యూనియన్ స్థాపించబడెను. శ్రీ కాకర పోమేశ్వరావుగారిని అధ్యక్షులుగాను శ్రీ ఎమ్. కృపాదానంగారిని కార్యదర్శిగను మరి 18 మందిని కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకొనిరి.

మద్యనిషేధం రద్దు చేయాలని, రాజకీయ బాధితులకు భూములను రద్దుపర్చి దున్నేవారికే భూములు ఖాయపర్చాలని, హరిజనుల మాదిరిగా పే క్రైస్తవులకు కూడా ఉద్యోగ సదుపాయాలు కలుగచెయ్యాలని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించారు.

శ్రీ చిట్టూరి ఇంద్రయ్య ఎం. ఎల్. ఎ. గారు మాట్లాడుతూ హరిజనులు పార్టీలకులోనుగాక తమ హక్కులను పొందుగా ప్రభుత్వమునకు తెలుపుకోవాలనీ ప్రభుత్వం హరిజనుల అభివృద్ధికి హెచ్చు ప్రాధాన్యతనిచ్చుచున్నదనీ అవసరపడు ఆందోళన పనికిరాదని చెప్పారు. శ్రీ నంబూరి శ్రీనివాసరావుగారు హరిజన సమస్యలను విపులీకరించారు. (స్వ. వి.)

మద్యనిషేధ దాడి

కావలి, జనవరి 17: కావలి డి. వై. ఎస్. పి. శ్రీ పి. నారాయణరావుగారు ఇన్‌స్పెక్టరు వై. సూర్యనారాయణ, సబ్ యిన్‌స్పెక్టర్లు ఎస్. రామమూర్తి, షేక్ అహమ్మద్, జి. ఎస్. ఆర్. ఆంజనేయులు, పి. కోదండరామయ్య, కె. వి. సుబ్రహ్మణ్యంగార్లతోను, తగు సిబ్బందితోను 13 తేదీ ప్రొద్దున్నే కావలికి 5 మైళ్ళ దూరమునందు లింగంగుంటగ్రామంపై దాడిచేసి 395 గాలన్లు సారాపూట గల 22 పండలను, 845 డ్రాములు సారాయిగల 13 సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ సందర్భంలో 17 మందిని అరెస్టుచేశారు. స్వ. వి.

రాష్ట్రగ్రామోద్యోగి సంఘం

విజయవాడ, జనవరి 20: ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగసంఘ కార్యవర్గ సమావేశము 18 తేదీన అధ్యక్షులు శ్రీ కొ. వెంకటరత్నం చౌదరిగారి అధ్యక్షతన యిక్కడ జరుపబడినది. ఆంధ్రప్రభుత్వము వద్దకు రాయబారము వెడలు సందర్భమున సమర్పించు, మెమొరాండము గురించి, జిల్లా సంఘముల అభివృద్ధిని గురించి చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సంఘ మహాసభ ఏప్రియలులో నెల్లూరు జిల్లాలో జరుపుటకు నిశ్చయించారు.

కాంగ్రెస్ వాదుల కర్తవ్యం

సంజీవరెడ్డిగారి ఉద్బోధ

శ్రీకాకుళం, జనవరి 20: ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న మధ్యాహ్నం శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సభలో ఉపన్యసిస్తు 80 సంవత్సరాల క్రిందట కాంగ్రెసు కార్యకర్తలు ఎలరిపించిన వారు చేతిపట్టుకొని విస్వాసంతో జీవిస్తేయం, ప్రజాక్షేమమే పరమావధిగా గ్రామగ్రామానికి కాంగ్రెసు సందేశం తీసుకుపోయి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వివిధంగా ప్రజాసేవ చేశారో కాంగ్రెసు ప్రభుత్వాలు గావించిన కార్యక్రమాలను వివరీకరిస్తూ, ప్రజాపరములను ప్రభుత్వమునకు ప్రభుత్వోద్యోగులకు తెలుపుతూ స్వార్థరహితమైన ప్రజాసేవకు కడంగటం కాంగ్రెసు కార్యకర్తల కర్తవ్యమని ఉద్బోధించారు.

అవాడు స్వలాభంకోసం ఏ కాంగ్రెసువాడి పనిచేయలేదు. ఈవాడు తుదకు పర్మిట్లకు కర్నూలు మదరాసులకు వెళ్లడంలోపడ్డారు. ఏ బీదవాని కష్టసుఖాలో తెలుసుకోవాలంటే తిరిగి గ్రామాలవెంట తాలూకాకు యిద్దరేవా కాంగ్రెసు కార్యకర్తలుపోయి సంచారం చేయాలి. డబ్బువల్ల ఈపని కాదు. కాంగ్రెసు బలహీనమైనదని అంటూండటంవింటున్నాము. దేశంలో ఎన్నికలముందు లేచినపార్టీలమాటలలో పుంచి, నేడు కమ్యూనిస్టులు గ్రామాలవెంట పోయి బీదవారి కష్టాలు తెల్సుకొంటూ ప్రభుత్వోద్యోగుల ముందు పెట్టి కొంత సహాయం చేయిస్తున్నారు. వీటివలన పోయి తీసుకొంటూన్నారు. ఐతే పరాయిప్రభుత్వం 200 ఏళ్లు మనల్ని పాలించి పోయిందని పంతోషించాం. కాని తిరిగి పరాయి దేశాలు మన కమ్యూనిస్టులద్వారా దేశంలో ప్రవేశం చేసుకో చూచుకోవడం దేశానికి ముప్పు. ఇదే కాంగ్రెసు కార్యకర్తలు కేడు ఎదుర్కొనాలి."

విభేదాలు కొన్ని కాంగ్రెసువారిలో రావచ్చు. దేశ క్షేమమనుకోవటం అటు వంటివి తాత్కాలికంగా వచ్చినా సమన్వయం చేసుకోవాలి. యీ శ్రీకాకుళం జిల్లా మనకు బడినదేనని రాయలసీమ వంటిదేనని మామధ్యాతీ మాటలు చెప్పి లాభంలేదు. లోటురాష్ట్రం ఆంధ్రరాష్ట్రం అని తెలిసీ కూడా రాష్ట్రం తెచ్చుకొన్నాం. ఒక్క ఎత్తున మన రాష్ట్రంలో ఏ కార్యం చేయలేము.

సమావేశారంభము జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కోటగిరి సీతారామస్వామిగారు జిల్లాలో కాంగ్రెసు పరిస్థితులు వివరించేరు. పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ సర్వింహంగారు పట్టణకాంగ్రెసు వ్యవహారాలను గురించి మాట్లాడారు. ఆయనే సభకు అధ్యక్షతవహించారు.

సంజీవరెడ్డిగారు జిల్లాలో కొందరు స్వల్ప అభిప్రాయభేదాలు పొగొట్టుటకు వచ్చి పంతపం తెలుపుతూయింకా వున్నవారినికూడా కాంగ్రెసులోనికి వచ్చి సహకరించాలని విన్నవించారు.

దివితాలూకాలో కలరా

చల్లపల్లి, జనవరి 16: గత సంవత్సరం డిశెంబరులో దివితాలూకాలో 12 గ్రామములందు కలరావ్యాధి మూడు 160 మందికిపోకి, 65 మంది మరణించారు. కృష్ణాజిల్లా ఆరోగ్య ఆఫీసరు డా॥ బి. సోమసుందరరావుగారు, చల్లపల్లిరెండో హెల్తుఇన్‌స్పెక్టరు శ్రీ గుంటేశ్వరరామమూర్తిగారితోకలిసి ప్రతి గ్రామము శ్రద్ధగాతిరిగి కలరారోగులకు మందులిచ్చి, మూడు పన్నెండు వేల మందికి కలరా ఇన్‌జక్షన్లు యిచ్చారు. అదనముగా ఇద్దరు స్పెషల్ డ్యూటీ హెల్తు ఇన్‌స్పెక్టర్లుకూడా పనిచేయుచుండిరి. ప్రస్తుతం వ్యాధి అదుపులోకి వచ్చినట్లు తెలియుచున్నది.

ఆంధ్రదేశ పంచాయతీల మహాసభ కార్యక్రమం

నెల్లూరు, జనవరి 19: ప్రథమ ఆంధ్రదేశ పంచాయతీల మహాసభ ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో నెల్లూరులో జరుగును. పర్ కొంతి రామమూర్తిగారు అధ్యక్షతవహించెదరు. స్థానిక స్వపరిపాలనా మంత్రి తిమ్మారెడ్డిగారు సభను ప్రారంభించెదరు. ఆచార్య రూమిడిఘాడి వెంకటరంగయ్యగారు జాతీయ పతాకమును ఎగురవేయుదురు. ఈ సభలు నెల్లూరు పురమందిరమునజరుగును. రాజమహేంద్ర వరములోని ఆంధ్రరాష్ట్ర పంచాయతీ యూనియన్ కార్యాలయమును సభ ఏర్పాటుచేయుటకు నెల్లూరుకు మార్చబడినది.

గుంతకల్లులో రంగులు తయారు చేయు ఫ్యాక్టరీ నిర్మించాలి

తిమ్మనపల్లి, జనవరి 16: పట్టణ కాంగ్రెసు సంఘంవారు జి. ఆర్. లింగంగారి అధ్యక్షతన యీనెల 15 వ సమావేశమై గుంతకల్లులో ఒక గుయుపరాతిని కరిగించు కర్మాగారమును, రంగు అద్దకము, రంగులు తయారు చేయు ఫ్యాక్టరీ నిర్మించాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఇందు కవసరమైన విశాలమైన గరుసు నేలలు ముడిసరుకులు యిచటకు 30 మైళ్ల దూరంలో లభ్యం కాగలవని కూడ తీర్మానంలో పేర్కొన్నారు. బళ్లారిలోని పారిశ్రామిక కళాశాలను యిచటకు మార్చాలని కూడా కోరారు.

శ్రీకాకుళంజిల్లా అభివృద్ధికి కోటి రూ. లు ఖర్చు

నారాయణపురం ప్రాజెక్టు సభలో సంజీవరెడ్డిగారి ప్రకటన

శ్రీకాకుళం, జనవరి 20: ఆంధ్ర ప్రభుత్వ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న సాయంకాలం నారాయణపురం ప్రాజెక్టు మహాసభలో ప్రసంగిస్తూ శ్రీకాకుళంజిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కోటి రూ. లు ఖర్చు పెట్టదలచిందనీ, ఈ కోటి రూ.లతో ఏయేపనులు ముందు చేయాల్సి ఉన్నదో తెలుపుతూ ఇంజనీరు సహకరించవలసి ఉన్నదని చెప్పారు.

ప్రభుత్వం ఏమూలేళ్లపాటైనా ఉంటే ఏదైనా చేయవచ్చు. అయినా ప్రభుత్వం యేర్పడి 8 నెలల్లోనా నీ నారాయణపురం ప్రాజెక్టుకు కంకుస్థాపన చేయగలగడం చాలా సంతోషకరంగా ఉన్నది అని సంజీవరెడ్డిగారన్నారు.

ఈ మహాసభ దూసి రైల్వేస్టేషనుకు దక్షిణ శ్రీకిల్లి అప్పలనాయుడు యం. యల్. ఏ గారి స్వగృహమున జరిగింది కలెక్టరు యం. పి. కరియప్పగారు తాడేపల్లి రాజగోపాలరావుగారు వచ్చారు.

శ్రీకాకుళం తాలూకా సంఘం వారికి వినతిపత్రం (పద్యములు) సమర్పించారు. దూసిరైల్వేస్టేషన్ సంక్షేమసంఘంవారు దూసి రైల్వేస్టేషను జిల్లా కేంద్రానికి 5 మైళ్ళే యుండి అవాదిగా మెయిలు ఆగుచూవుండేది. కొన్ని సంవత్సరాలుగా మెయిలుబండ్లను ఆపుట మాని వేయుటవల్ల యీ ప్రాంతీయులకూ శ్రీకాకుళం పోయేవారికి యిబ్బందిగా వుందనీ తిరిగి ఆ యేర్పాటు చేయాలనీ, దూసి-రాజగోపాలరోడ్డు 80 సం॥ రాలైనా కాలువలకు వంతెనలు పూర్తి కాలేదనీ, వాటిని పూర్తి చేయించాలనీ, దూసిలో వైద్యశాల, కూరగాయల పండ్లతోటలు పెంచించాలనీ కోరారు.

మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ తిమ్మనేని సాపారావుగారు మంత్రిగారికి అధ్యక్షులకు ప్రేక్షకులకు ఆహ్వానం చెప్పారు.

సభకు మూడు 10 వేలు ప్రజలు వచ్చిరి. సంజీవరెడ్డిగారు మహాసభను ప్రారంభిస్తు యింతి పుత్సాహంగా రైతాంగం వచ్చుటలోనే యీ మహాసభ వుద్దేశ్యం బోధపడిందనీ అన్నారు.

"200 సం॥ రాలుగా యిటువంటి పదేజిలాలు వృథాగా సముద్రంలో పోయాయి. అయితే 5 ఏళ్లయి కాంగ్రెసు ఏమిచేస్తోందని అడగవచ్చు. అంతే కాదు కాంగ్రెసు వచ్చాక కరువు కాటకాలూ వచ్చాయనీకూడా అనవచ్చు. కరువు కాటకాలు ఒకరు కోరి రావు వచ్చేవి కావు. వర్షాలు రావడం కూడా అంతే. ఈ సంవత్సరం మీ జిల్లాయే కాదు మా రాయలసీమకూడా వర్షాలు పడడంచేత పంటలూ బాగా పండినవి. శ్రీ తిరుపతిరావుయివాయితరరాష్ట్రానికి తిండిగింజలు సప్లయిచేసే శక్తిగలిగింది. రైతులంతా ప్రాజక్టులు కట్టండి యింకా పండిస్తాం. అంతే యింకా మరోరాష్ట్రానికి అవసరమైతే గింజలు సప్లైచేసే పరిస్థితిలో వుండడం అందరికీ ఘనమే. దేనికైనా డబ్బు వుండాలి. మూడు కాలాలు పరిగెలుంటే పనికాదు వర్షాలుంటేనే ప్రాజక్టులే అక్కరలేదు. అంచేత దైవశక్తికొప్పదు. అది ఎప్పుడు ఏపని చేయిస్తుందో మనం ఎరగము. మంత్రులు వస్తున్నారు పోతున్నారు. కాని ఏ ప్రాజక్టు కాలేదని మీలో ఆవేదన అక్రోశం వుండవచ్చు. మంది బిడదేశం. అమెరికాలో న్యూయార్కు పట్నం బడ్జెటు కంటే మన దేశం బడ్జెటు తక్కువ. ఇంత విశాల దేశంలో ఎన్నో ప్రాంతాలకు మనం పనులు చేయాలి. ప్రాజెక్టులు కావాలని మీరు కోరుతూంటే కాదనే మంత్రులెవరూ వుండరు. నేనూ రైతుబిడ్డనే, నాకూ రైతుల కష్టసుఖాలు బాధకాల

మద్రాసు ధరలు

మద్రాసు, జనవరి 22:

బంగారు-పండి శేటిమధ్యాహ్నాన్ 1 గంటకు పవరకు 1-8 ఎక్స్‌డుబొమ్మ పేల్పుటాన్సుతో బరో రు. 56-12-0
పెట్టాబంగారు తులం రు. 85-0-0
మూడు బంగారు రు. 88-8-0
పీమపండి తులం100 కి రెడి 160-8-0
చిల్లర ధర రు. 1-10-0

వేరుశనగ:

(581 పౌ॥ 1-8 ఎక్సుబోస్తా గిడ్డంగులు మెషిన్- పేల్పుటాన్సుతో పరో) రు. 164-167
పేలుశనగకూలి ఎక్సుపెల్లరీ బిలో8% (500పౌ.) రెడి-చిల్లరధర రు. 325-326
పెంకాయకూలి (87½ పౌనులు గల) అంబుమార్కు రు. 84-8-9
ఎం.ఎస్. బ్రాండ్ కుబ్బా 84-8-9
లాజ బ్రాండ్ రు. 84-0-9

ఆముదం

500 పౌనులు గల బారుల ఒకటికి తిరుపత్తూరు రు. 260-0-0
వేలూరు జూనియర్ బ్రాండ్ 87½ పౌ. 21-0-9

పంచదార

బ్రిటిషు(రెల్లకి) (2అందరు) 82-8-9
82-12-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 22: ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

కెండి (100 కు.)	158-15-0
బంగారం (1 తు.)	88-14-0
వెండి	56-4-0

కలకత్తా ధరలు: — 158-12-0
84-8-0 వెండి 57-0-0.

అన్ని మంచి స్టోర్లలో లభ్యము

1954-55 సంవత్సరపు నెల్లూరు జిల్లా కావలిలాలూకా, చింతలదేవి లైవ్‌స్టాక్ రిసర్చి స్టేషన్ కావలసిన పశుగ్రాసము సప్లయి చేయుటకు టెండర్లు.

1-4-1954 నుండి 31-8-1955 వరకు 18 నెలలకు నెల్లూరు జిల్లా చింతలదేవి యందలి లైవ్‌స్టాక్ రిసర్చి స్టేషన్ పందలి పశువులకు అవసరమైన తిండి, గోధుమ పొట్టు, వేరుశనగ పిండి, పత్తి గింజలు, ఉలవలు, పప్పుపొట్టు వగైరా పశుగ్రాసము సప్లయి చేయుటకు 15-2-1954 తేది మధ్య 8 గంటలవరకు నెల్లూరు జిల్లా, కావలి తాలూకా, చింతలదేవి పోస్టు, లైవ్‌స్టాక్ రిసర్చి స్టేషన్, ఫారం మేనేజరు గారి చిరునామాకు టెండర్లు దాఖలు చేసికొనవలెను.

రెండు (2) ఫారములు గల పెట్టె ఒకటికి రు.5-1-8 చెల్లించి, కావలసిన పరిమాణముల పెయ్యలు, టెండరు పత్రములతో టి గల టెండరు ఫారములు మూపరీం టెండెంటు, లైవ్‌స్టాక్ రిసర్చి స్టేషను లాంకి. పి. వారివద్ద పొందవచ్చును. టెండరు ఫారములు యితరులకు మార్చగూడదు. పైన వివరించిన పశుగ్రాసములో పత్రకము చేయ లైవెస్సు పొందియున్ని వారి టెండర్లు పంపుకొనవలెను.

ఫారము మేనేజరు,
లైవ్‌స్టాక్ రిసర్చి స్టేషన్,
చింతలదేవి, కావలి తాలూకా,
20.1.54. నెల్లూరు జిల్లా.

మద్రాసు, హైకోర్టు.

O. P. నెం 417/1948.

ఇండియన్ కంపెనీల ఆక్టు విషయములోను, "విజయ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్" విషయములోను.

వి. వి. లక్ష్మీనారాయణశాస్త్రి - పిటిషనరు.

పై వ్యవహారములో, పై పిటిషనరు (రిటిషనరు)దాఖలుచేసిన పిటిషన్‌లో బ్యాంకింగు కంపెనీల Act 10 of 1949, బ్యాంకింగు కంపెనీల (పరిరక్షణ) ఆర్డినెన్సు No. 4 of 1953 క్రమము ప్రకారము పై బ్యాంకు wound-up కావలెనని, శ్రీ K. రామచంద్రరావు, (అడ్వొకేటు, మద్రాసు, ఇందులోని ప్రతివాదులకు లిక్విడేటర్) బ్యాంకుకు అఫీషియల్ లిక్విడేటరుగా నియమించుచు, మద్రాసు హైకోర్టు వారు 19-1-1954 తేదిన ఈ తీర్పులు జారీచేసినారు.

కె. జి. కృష్ణయ్యరు &
ఏ. సి. యస్ చారి,
పిటిషనరు అడ్వొకేట్లు,
మద్రాసు హైకోర్టు.

క్రీడారంగం

ఇంగ్లండ్‌పై వెస్టిండీస్ గెలుపు

మొదటి టెస్ట్ ఫలితం

కింగ్‌స్టన్, జనవరి 21: వెస్టిండీస్ క్రికెట్ జట్టు ఈవేళ ఇక్కడ మొదటి టెస్టులో ఇంగ్లండ్‌ను 140 పరుగుల తేడాతో ఓడించింది. 6 రోజుల టెస్ట్ ఆటలో ఇది చివరిరోజు.

మొదటి ఇన్నింగ్సు-వెస్టిండీస్ 417, ఇంగ్లండ్ 170, రెండవ ఇన్నింగ్సు-వెస్టిండీస్ 219 (6 వికెట్లకు డిక్లేర్డ్), ఇంగ్లండ్ 816 (అవుటు).

హైద్రాబాద్‌లో స్త్రీల సైకిల్ పోటీలు

హైదరాబాద్, జనవరి 21: హైదరాబాద్‌లో మొట్టమొదటి సారిగా సికింద్రాబాద్ స్త్రీల సైకిల్ క్లబ్బు ఆధ్వర్యంలో జరపబడ్డవి. అబిడ్ సర్కిల్ నుండి చార్మినార్ వరకూ 2 మైళ్ళ దూరం పందెం జరిగింది.

మిస్ ఆయేషా (14) సం., మిస్ హెచ్. మైకేల్, మిస్ ఎలెనిసికేరా మొదటి 3-స్థానాలను సంపాదించారు.

సీనియర్స్ జాబితాలో (7 మైళ్లు) సీట్ చాంపియన్ హోలీజ్ పరుగు మొదటివాడు గానూ, రామస్వామి, రాజుగుండ్ లు రెండవ, మూడవ స్థానాలలోను వచ్చారు.

ఆర్థికమంత్రి మీ జోక్కా, లేగారు బహుమతులను పంచుతూ, అంతర్రాష్ట్ర క్రీడారంగంలో హైదరాబాద్ ముందుకు పోగలనీ, దానికి ప్రభుత్వం సాయపడుతుందనీ తెలియజేశారు.

హైద్రాబాద్‌లో సిల్వర్ జూబిలీ జట్టు

సిల్వర్ జూబిలీ కౌమార్వెల్తు క్రికెట్ జట్టు ఈవేళ బొంబాయి నుండి విమానంలో ఇక్కడికి వచ్చింది. వెస్ట్ ఆటగాడు గులాం అహమద్, రామ్ క్రికెట్ సంఘాధ్యక్షుడు పి. ఎం. రెడ్డి, ఉపాధ్యక్షుడు మేజర్ ఎన్. కనకస్వామి, కార్యదర్శి నూర్ అబ్బాసీ గార్లు హృదయపూర్వక స్వాగతమిచ్చి హీరాలెఫోర్టులో వసతి ఏర్పాటుచేశారు.

సిల్వర్ జూబిలీ జట్టులో సంస్థాన క్రికెట్ జట్టు రేపటి నుండి మూడు రోజుల టెస్టు ఆడుతుంది. హైదరాబాదు జట్టులో ఎం. వి. బాబ్జీ, సుల్తాన్ ముహమ్మద్ లకి స్థానం ఇవ్వబడింది.

హైదరాబాదు జట్టు-గులాం అహమద్ (కెప్టెన్), వజీరా, ఎం. వి. బాబ్జీ, కె. ఆర్. పటేల్, మృత్యుంజయ, దస్తగీర్, ఖుర్షీద్, సుల్తాన్ ముహమ్మద్, హుసేన్, ఫజలుద్దీన్, రామకృష్ణ, రజ్జాక్ (పన్నెండోవాడు).

సిల్వర్ జూబిలీ-వి. ఎ. కార్నెట్ (కెప్టెన్), సి. కె. కార్నెట్, గిబ్, ఎమ్మెట్, సుబ్బారావు, ఎడ్రిచ్, హాట్రిక్స్, బారక్, లాక్స్టన్, బదర్సన్, చెర్రీ, మూర్హెడ్ (పన్నెండోవాడు).

మద్రాసు ఒలింపిక్ పోటీలు

మద్రాసు, జనవరి 21: పెడిక్కడ 27-వ మద్రాసురాష్ట్ర ఒలింపిక్ పోటీలలో మూడ్రోజుల కబడ్డీ పెమ్మపైపల్సు ఘట్టం ప్రవేశించింది. వేలూరు కె. కె. హైస్కూలు, అంబూరు హెచ్. హెచ్. స్కూలు, ఆరణి బోర్డు హైస్కూలు లేక రైలుమీదియా హైస్కూల్ పెమ్మపైపల్సుకు అర్హత వచ్చినవి.

పెడిక్కడ ప్రధాన జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్ పోటీ జరిగింది. ప్రథమస్థానం మద్రాసు కేడెట్ జిమ్నాషియంకూ, రెండవస్థానం కె. ఎం. పి. ఎ. కాలేజికి వచ్చినవి.

బాక్సింగ్‌లో సింహళ బాక్సర్లు అతికియించారు. వాళ్లు సింహళ ఒలింపిక్ బాక్సర్ అలెక్స్ అధయపేఖర దగ్గర శిక్షణ పొందినవారు.

వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు

కాలుగల మద్రాసురాష్ట్ర వెయిట్‌లిఫ్టింగు, శరీర సౌష్ఠవ పోటీలు 23, 24 తేదీలలో గోఖలేహాలులో జరుగుతవి. ఉదయం 9 నుంచి సాయంత్రం 8 వరకు వెయిట్ లిఫ్టింగు పోటీలు ఆదివారం సాయంత్రం 5-30 1954 మద్రాసు పోటీలు జరుగుతవి.

అలిండియా హార్డుకోర్టు టెన్నిస్

అలిండియా హార్డుకోర్టు టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు 28 వ ఎగ్మూరు స్టేడియం లో ప్రారంభమవుతవి.

ఆంధ్ర ఎమెచ్యూర్ మల్లయుద్ధ సంఘం

విజయవాడ, జనవరి 21: జనవరి 24 వ తేదీ ఆదివారం పొద్దుటి 8 గంటలకు విజయవాడ మ్యూజియం హాలులో ఉయ్యూరు కుమారరాజా గారి అధ్యక్షతన ఆంధ్రరాష్ట్ర ఎమెచ్యూర్ మల్లయుద్ధ సంఘ నిర్మాణమునకు సమావేశము జరుగును. ఆసక్తిగల వీరులు, అభిమానులు సమావేశమునకు రావలెనని కన్వీనర్ పండితూరి రాజగోపాల్ గారు తెలుపుకున్నారు. సమావేశమునందు ఆంధ్రరాష్ట్ర ఎమెచ్యూర్ మల్లయుద్ధ సంఘమునకు కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకొనవలెను. అలిండియా ఇండియా పోటీలకు ఆంధ్ర ప్రతినిధులను పంపుకోవలసియున్నది కాబట్టి సమావేశమగుట.

మద్యనిషేధ విచారణ సంఘం

29 న కర్నూలుకు లోక: రెండు రోజులు రాజధానిలో విచారణ

('ఆంధ్రపత్రిక' విశేషము)

కర్నూలు, జనవరి 22: మద్యపాన నిషేధాన్ని యింకా అమలులో ఉంచాలా తీసివేయాలా అనే విషయం విచారించి తగు శిఫారసులు చేయుటకు, కొండారెడ్డి మూర్తి గారు అధ్యక్షులుగా ఆంధ్రప్రభుత్వం నియమించిన, విచారణ సంఘం యీనెల 29 న మద్రాసు నుండి కర్నూలు వస్తారు.

కర్నూల్లో రెండురోజుల పాటు ఉండి మద్యపాననిషేధంగురించి విచారణ జరుపుతారు. ఆ సందర్భంలో పేర్కొన్న అధికారులతోగూడా చర్చిస్తారు.

ప్రస్తుతం యీ సంఘంలో అధ్యక్షులు రావుమూర్తి గారు, సభ్యులు రంగనాథరావు గారు యీ యిద్దరు మాత్రమే ఉన్నారు. ఈ సంఘంలో యింకో సభ్యుడు గా మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి సి. పట్టాభిరామారావుగారిని ఆంధ్రప్రభుత్వం నియమించింది. కాని వారింకా యీ సంఘంలో సభ్యుడుగా చేరలేదు. అడ్డిపదవిని వదిలి యీ సభ్యత్వం స్వీకరించుటకు అనుమతించవలసి వింది అంధ్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతోనూ, మద్రాసు ప్రభుత్వంతోనూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ ఉన్నది. తనవిచారణ సంఘవారు ఫిబ్రవరి 15 తేదీనాటికి తమనివేదిక సమర్పించవలసి ఉండటంవల్ల వ్యవధి అట్టే లేనందున శ్రీ సత్యనారాయణగారు యీ సంఘంలో సభ్యుడుగా చేరడం తటస్థించక పోవచ్చునని అనుకొంటున్నారు.

వారే మనకా ఇద్దరు, శ్రీ కొండారెడ్డి మూర్తిగారు, శ్రీ రంగనాథగారు మాత్రమే ఈ విచారణ జరుగించి నివేదిక సమర్పించవలసి వుంటుంది.

ఈ విచారణ సంఘంవారు ఇక్కడ పని పూర్తిచేసుకొని విజయవాడ వెడతారు. అక్కడినుంచి కడపవరకు, మద్రాసుకు తిరిగివస్తారు. ఆపై వ్యవధి లేనందున ఇంకా ఎక్కువచోట్లకు ఈ సంఘంవారు వెళ్లలేక పోవచ్చునని కడపనుంచి మద్రాసుకు రాగానే నివేదిక రచనకు ఉపక్రమిస్తారు.

అడ్డతీగలనుంచి సేతిపల్లికి రోడ్డు

కర్నూలు, జనవరి 22: తూర్పు గోదావరిజిల్లా ఎల్లవరం తాలూకాలోని అడ్డతీగల గ్రామమునుంచి, చోడవరం తాలూకాలోని సేతిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మించుటకు ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది. యీ రోడ్డు నిర్మించడానికిగాను, కంకరరాళ్లు, కుమురాయి, బండ్రపాలెం, రాజంపాలెం గ్రామాలలో 27 ఎకరాల 32 సెంట్లభూమిని తిరుగోలవలసిందిగా పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుకు ప్రభుత్వం ఉత్తర్వులు పంపింది.

ఉద్యోగ వార్తలు

కర్నూలు, జనవరి 21: పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భద్రప్పగారు శెలవుమీద వెడటంలో ఏర్పడే ఖాళీలో మురిసిపల్ కౌన్సిల్, స్థానిక సంస్థల ఇంజినీర్ శ్రీ కె. ఎస్. అనంతరామన్ గారిని నియమించారు.

విశాఖపట్టణంలో జనాభా లెక్కల కమిషనర్ గా పనిచేస్తున్న ఆర్. భాస్కరరావుగారిని అక్కడే జిల్లా సెటిల్‌మెంట్ గా నియమించారు. ఉప్పులూరి సత్యనారాయణరావు గారిని గుంటూరు అడిషనల్ జిల్లా, సివిల్ న్యాయమూర్తిగా నియమించారు జి. వాగిరెడ్డిగారిని విజయనగరం ఎస్టేట్లు రద్దు ట్రిబ్యూనల్ చైర్మన్ గా నియమించారు. సాంబశివరావు చౌదరిగారిని కడప జిల్లా, సివిల్ న్యాయమూర్తిగా నియమించారు పి.ఎ. నజరత్ గారిని మద్రాసు రాష్ట్రానికి కేటాయించారు.

శ్రీ ఎమ్. పి. పాయ్ రాగా శ్రీ చంద్రగిరి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు ఎమ్. రంగారావుగారు విజయనగరం అడిషనల్ అసిస్టెంటు సెటిల్‌మెంట్ ఆఫీసరుగా పడతారు.

మొరాకోలో ఫ్రాన్స్, స్పెయిన్ విభేదాలు

టెట్వాన్ (స్పానిష్ మొరాకో), జనవరి 21: మొరాకో అసలు సుల్తాన్‌ను తొలగించి ఫ్రెంచివారు కొత్తవాడ్ని కత్తెరుల్లాన్ సింహాసనంపై కూర్చుండబెట్టడానికి స్పెయిన్ ఇష్టపడటంలేదు. టెట్వాన్ కలీఫాకు పూర్తి స్వాతంత్ర్యం ఉండాలని స్పానిష్ మొరాకోలోని స్పానిష్ హైకమిషనర్ జనరల్ మార్టిన్ వాయిదులను సమావేశపరిచి ప్రతిపాదించారు.

ఈ వాయిదాలంతా అయన ప్రతిపాదనను పరిశీలిస్తూ, తాము మొరాకో సుల్తాన్ అధికారాన్ని గుర్తించేది లేదనీ, టెట్వాన్‌ను ఫ్రెంచివారి నుంచి విడిపించాలనీ తీర్మానించారు.

సుల్తానుకు ఫ్రెంచిమద్దత్

తన కొడుకును రక్షించుకు వేరుకు మొరాకో సుల్తాన్‌కు కొనసాగిన సర్వసహాయాలూ ఫ్రాన్స్ చేస్తుందని ఫ్రెంచి అధ్యక్షుడు కోటీ నేడు పారిస్‌లో ప్రకటించారు.

భారతీయ సమస్యా పరిష్కారానికి ఒప్పంద ప్రయోజనం

సింహళ ప్రధాన మంత్రి సర్ జాన్ వివరణ

కొలంబో, జనవరి 22: 'సింహళ దేశస్థులు కాని వారి పందరిని రిజిస్టరు చేయడంవల్ల అక్రమంగా ద్వీపంలోనికి ప్రవేశించినవారి సంఖ్యలో తేలిపోతుంది. వారు తెలిపే వివరాలవల్ల క్రమంగా ప్రవేశించినవారి సంఖ్యలో, అక్రమంగా ప్రవేశించినవారి సంఖ్యలో తెలిసిపోతుంది' అని సింహళ ప్రధాని సర్ జాన్ కొటలావాలా ఈవేళ భారతదేశముండి యిక్కడికి తిరిగి రాగానే చెప్పారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన ఇలా అన్నారు: పరోక్షజనుల జాబితాలో కనబడే భారతీయులందరినీ, వారు పనిలేనివారుగాను, జీవనోపాధిలేని వారుగాను వున్నట్లయితే భారతదేశానికి పంపివేస్తారు. తమ వృత్తిని మార్చుకునే భారతీయులనుగూడా భారతదేశం పంపివేస్తారు. తమ పని పోయిన ఒక కార్మికుడు మోటారు డ్రైవరుకాగోరితే, అతనిని ద్వీపంలోవుండి నివ్వరు ఇప్పుడు ఏ దేశంవారూ కాకుండా వున్నవారిని సింహళ పౌరులుగానో, భారత పౌరులుగానో రిజిస్టరుచేయడంవల్ల సమస్య 10 సంవత్సరాల్లో మరింతమైపోతుంది. భారతదేశానికి ఉచితంగా పోవడానికి అవకాశమిచ్చి డబ్బు పంపే పోకార్యాలు కల్పిస్తామని ఆశపెట్టి, గ్రాటుయిటీ యిస్తామని ఆశపెట్టి, భారతపౌరులుగా రిజిస్టరు చేసుకొనడానికి ప్రోత్సాహం కల్పిస్తాము. భారత పాస్‌పోర్టుగాని, సింహళ పాస్‌పోర్టుగాని ఉన్నప్పుడే ఉభయదేశాలమధ్య ప్రయాణాలు జరగవలసివుంటుంది.'

గ్రాటుయిటీలు యిచ్చే కర్తవ్యం యెవరిపై వుంటుందని అడిగగా ఏవరాలు యింకా తయారుకాలేదని ఆయన అన్నారు. ఐనప్పటికీ పారిశ్రామిక యజమానులు కొంత సొమ్ము భరించాల్సి వస్తుందని సూచించారు. భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి జరుగుతూ వుండటం వల్లనూ సింహళ పౌరులుగా రిజిస్టరు చేసుకున్న భారతీయులుగూడా సింహళ పౌరస్వత్వమునువదలుకొని భారతదేశం వెళ్లగోరవచ్చునని ప్రధాని అన్నారు.

సిన్హాలీస రెండవ భాషగా మాత్రమే వుంటుందని, బోధనభాష మారదని ప్రధాని హామీయిచ్చారు.

ఢిల్లీ ఒప్పందంలోని కి మరియు నూలుమైనవిగా వుండడంవల్ల దాన్ని అమలుచేయడానికి తగిన విధానాలను చేరుస్తారా అని అడిగగా 'ఇది ప్రధాన సూత్రాలపై ఒప్పందం మాత్రమే. ఈ ఒప్పందాన్ని నేను నా మంత్రివర్గానికి నివేదిస్తాను. పండితి నెహ్రూతో తన మంత్రివర్గానికి నివేదిస్తాను. ఒప్పందం ధృవపరచబడిన తరువాత ఉభయులు సంప్రదించి వివరాలు తయారుచేయవచ్చు' అని సర్ జాన్ సమాధానమిచ్చారు.

సర్ జాన్ ప్రారంభోపన్యాసంగా ఒక ప్రకటనచేస్తూ ఇలా అన్నారు: "ఈ ఒప్పందము గౌరవప్రదమైన ఒప్పందము. దీన్ని మేమలాభాలను కాపాడే ఒప్పందము. ఈ ఒప్పందాన్ని అమలుపరచాలని నా ప్రభుత్వాన్ని నేను కోరుతాను. ఉభయ జనులు అంగీకారమైన ఒప్పందాన్ని విమర్శించేవారు యెప్పుడూ వుంటారు. వ్యర్థాన్ని తీసుకునివచ్చి వారు విమర్శ చేస్తారు. మా రాయబారివర్గం గౌరవప్రదమైన ఒప్పందం చేసుకొని వచ్చినట్లు బాధ్యతగలవారు అభిప్రాయపడుతున్నారు. సింహళ పత్రికలు ప్రాకులాడి. కమ్యూనిస్టులు, కమ్యూనిస్టుల పక్షాలతో అధికారం పాలకవర్గం చేసుకోగోరారు ఈ ఒప్పందాన్ని ప్రతికూలంగా వున్నారు. ఈ ఒప్పందాన్ని అమలు చేసినప్పుడు కమ్యూనిస్టులు దేశంలో వ్యాపింపజేసిన అసంతృప్తి తొలగిపోతుంది. విశాలదృష్టిగల ప్రధానులు తొలగిపోతుండరు. మన తేలికతనాలలో కమ్యూనిస్టు బాధవుండదు."

భారతీయులకు తిరుగులేని, ముప్పుకలుగు భయపడక కర్కశదేవని ప్రధాని హామీయిచ్చారు.

అగ్నేయాసియా ప్రధానుల పథకంలో పాల్గొనడానికి సింహళీయులు యెట్టి కుదరకులు విధించలేదు. ఈ పథకం ఎప్రిల్ నెల 7 తేదీ మధ్య జరుగుతుంది.

ఈపథకంలో పాల్గొనే సమ, ప్రధాని నెహ్రూ, మహమ్మదాలీ అంగీకరించారు. పండిత నెహ్రూ అధ్యక్షతన తంతిబాగ్రహం ప్రధాన కార్యదర్శి ఎం. ఇంగోలీ సీలీయా ప్రధానికి గూర్చి అనుకూలంగా వుంటుందని ఆశిస్తున్నాను.

అమెరికా - పాక్ సైనిక ఒప్పందం విషయమై పథకాలు చర్చ జరగగూడదని మహమ్మదాలీ కోరితే దాన్ని చర్చించము. దానిపై చర్చ జరగాలని నెహ్రూ పట్టుబట్టితే ఉభయులకు ఒక్కగానొక్కలా నిరాశే. ఆవిషయాన్ని వారు తెల్పుకోవాలని కోరుతాము' అని ప్రధాని వివరించారు.

నర్ జాన్ హామీ

బొంబాయి, జనవరి 21: ఇండో-సింహళ ఒప్పందము ఉభయదేశాల ఆర్థిక, వ్యాపార సహకారమునకు ప్రాతిపదిక వేసిందని సింహళ ప్రధాని సర్ జాన్ కొటలావాలా ఈవేళ యిక్కడ ఉద్ఘాటించారు.

బొంబాయిలో వర్తకసంఘాలప్రతినిధులతో మాట్లాడినప్పుడు 'ఇట్టి సహకారభావం అత్యవసరము. సింహళంలో భారతీయ వ్యాపారస్థుల పెట్టుబడిద్రవ్యం సురక్షితంగా వుంటుంది. భారత వ్యాపారస్థులకు ఆటుపోటుల ఉధృతి వుండదు. భారతీయులు సింహళంలో యెక్కువగా పెట్టుబడులు పెట్టారు. మేము ప్రధానిగావుండే కాలంలో మీ ద్రవ్యము, మీ హక్కులు సురక్షితంగావుంటవి. తరువాతకూడా వాటికి యెట్టి భంగము వుండదని నిశ్చయంగా చెప్పగలను' అని అన్నారు.

భారతదేశానికి అంత్య సందేశము

బొంబాయి, జనవరి 21: సరజాన్ కొటలావాలా, ఇతర సింహళ రాయబారులతో ఈవేళ యిక్కడనుండి విమానంలో సింహళానికి వెళ్లుతూ తమ యెడల భారతీయుల చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు చెప్పి యీవిధంగా సందేశంయిచ్చారు. ఉభయ దేశాల మధ్య యేర్పడిన మైత్రీవ్యవస్థ పూర్తిగా తొలగిపోయిందనీ, ఇట్టి మైత్రీవ్యవస్థ కలిగించేపనులను యెప్పుడూ మళ్ళీ ప్రారంభించరనీ ఆశిస్తున్నాను. మా పారిశ్రామికాభివృద్ధికి భారతీయుల సహాయ అవసరము. భారతి విశ్వవిద్యాలయాలలోను, పరిశ్రమలలోనూ మా విద్యార్థులకు ఉన్న శిక్షణం యివ్వడంలో మీ యాసహాయం చేయాలి. మా దేశంనుంచి వచ్చినప్పుడు భారతీయులను యిట్టి ఆదరాభిమానాలతో చూచుటామనివారు మీ ఇష్టగలవని, తాము భారతదేశంలోనుండి వచ్చారనే విషయమును సింహళీయులు లెప్పకు మరచిపోరు."

చెట్లు చేమలేని అడవిభూములలో వ్యవసాయ సదుపాయం

త్వరలోనే ప్రభుత్వం పరిశీలించి నిర్ణయిస్తుందని మంత్రి తిమ్మారెడిగారి ప్రకటన

(ఆంధ్రపత్రిక విశేషము)

కర్నూలు, జనవరి 22: రాష్ట్ర ప్రభుత్వ, వ్యవసాయ, అటవీశాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు నిన్న ఢోన్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, అట్టే చెట్టు పెరగని కొన్నిరకాల అడవిభూములను వ్యవసాయం నిమిత్తం పేదవాళ్లకు యిచ్చే విషయం త్వరలోనే ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేశారు.

ఢోన్ పంచాయితీ బోర్డువారు, ఢోన్ తాలూకా రైతుసంఘంవారు యీ బహిరంగసభలో మంత్రి తిమ్మారెడ్డిగారికి వ్యాసపత్రాలు సమర్పించారు. ఆ పత్రాలకు సమాధానంగా పై విషయం వెల్లడించారు.

మంత్రిగారు తమ సమాధానంలో యింకా యిలా చెప్పారు.

అడవులలో కొన్ని ప్రాంతాలలో పూర్వ కాలంనుండీ వ్యవసాయం చేసి ఉండడంవల్ల, చెట్లు చేమలు పెరగడంలేదు. అయినా వాటిని రిజర్వు అడవులుగా పరిగణించడం జరుగుతున్నది. బలంటి రిజర్వు అడవులు [illegible] ప్రజలకు వ్యవసాయానికి ఎలాంటి అడ్డంకులు రావడం లేదు. ప్రజలకుగూడా వాటి వల్ల ప్రయోజనమేమీ ఉండడంలేదు. అలాంటి రిజర్వు అడవులు భూమి విస్తీర్ణం నిమిత్తం భూమిలేని పేదవ్యవసాయదారులకు పంచిపెట్టేస్కీము ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని తెలియజేశారు అర్థిక, సామాజిక విచారణాలతో ప్రజల ఇబ్బందులను నివారించుటకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బలపర్చండి అని మంత్రిగారు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రభుత్వ ఖైదీల విడుదల చర్య

మద్రాస్ హైకోర్టులో విచారణ

మద్రాసు, జనవరి 22: ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంవారు యి జీవిత శిక్షలనుండి ఖైదీ అందరిని హైకోర్టు నందు అపీలు అపరిష్కృతముగా నుండే కేసులను సంబంధించినవారిని పరోల్ విడుదలచేశారు. ఆంధ్రప్రభుత్వం చేసిన యీ ఉత్తరవులవల్ల హైకోర్టులో అపరిష్కృతముగా నున్న అపీళ్ళను న్యాయమూర్తులు విచారణచేసి నిందితుల విషయమై తీర్పువియ్యటానికి అవ్యవధం లేకుండా చేయడం న్యాయ నిర్వహణలో అటంకం కలిగించడం అవుతుందా యనియు, అట్టిది కోర్టు ధిక్కారం అవుతుందా యనే ప్రశ్నలు దీనిపై మదరాసు హైకోర్టులో న్యాయ గోవిందమీనన్ న్యాయ దంబ్రా రెడ్డిగార్ల ఎదుట చర్చకు వచ్చింది. కాని న్యాయకేసుల అపీళ్ళు హైకోర్టులో విచారణకు వచ్చినపుడు ఈ ప్రశ్న ఉద్భవించకుండా న్యాయమూర్తులు ఆంధ్ర అడ్వకేటు జనరలును యీ సమస్య నిర్ణయపరచమని కోరారు. ఆంధ్ర అడ్వకేటు జనరలు శ్రీ దువ్వూరి సరస్వతి గారు తమ వాదనలు వినిపిస్తూ ప్రశ్నను విస్తృతపరచి ప్రభుత్వానికి అధికారముంది. రాజ్యంలో ప్రభుత్వపు కార్యనిర్వహణ సవరణ న్యాయపరిపాలనా శాఖలను ప్రభుత్వంయొక్క అంగములు. ఆయా శాఖలు నడపాయించే పనులు పరస్పరము చాలావరకు అన్యోన్యంగా వే ఉంటాయి. ఏ కారణం బట్టగాని కార్యశాఖపని న్యాయశాఖపనికి ప్రతికూలం అయినట్టయితే అది న్యాయ పరిపాలనను భంగపరచే తలంపుతో జరిగినట్లు భావించరాదని ప్రభుత్వానికి సర్వాధికారం ఉండబట్టే కార్యనిర్వహణ కోర్టు ధిక్కారముగా పరిగణించరాదని వాదించారు.

న్యాయమూర్తులు వాదనలన్నీ విని యీ విషయమై తీర్పును వాయిదా వేశారు. అపరిష్కృతముగానుండే అపీళ్ళను ఒక్కొక్కటిగా విచారణకు తీసుకొని త్రోసివేయడం జరుగగలదని అభిప్రాయం సూచించారు.

సాయుధ పోలీసు బలగం హెచ్చింపు

మరో మూడు దళాలకు సమీకరణ

కర్నూలు, జనవరి 22: ప్రత్యేక సాయుధ పోలీసు దళాల సంఖ్యను పెంచుటకు ఆంధ్రప్రభుత్వం నిశ్చయించింది. ఇప్పటున్న 14 దళాలకు గాక మరో మూడుదళాలకు సమకూర్చుటకు సమీకరించవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

14 దళాలకు 17 వ పెంచితే, సరిపోయినంత ప్రత్యేక సాయుధపోలీసు బలం ఉంటుందని ప్రభుత్వ అభిప్రాయం. ఇవి గాక, రాజధానిలో మరో రెండు ప్రత్యేక సాయుధ పోలీసు దళాలు ఉంటవి.

ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో 24 సాయుధ పోలీసుదళాలు, 18 మంది బారు స్పెషల్ పోలీసు దళాలు ఉండేవి. రాష్ట్రవిభజన సందర్భంలో, ఆంధ్రప్రభుత్వంకులబార్ స్పెషల్ పోలీసు దళాలలో ఒక్కటి గూడా అవసరంలేదని చెప్పి 13 ప్రత్యేక సాయుధ పోలీసు దళాలను తిమ్మవాటాగా తీసుకొన్నది. ఈ బలం చాలదని అభిప్రాయంతో ప్రభుత్వం యిప్పుడు మరో మూడు దళాలు పెంచాలని నిశ్చయించింది.

ప్రత్యేక సాయుధ దళాలను పెంచాలని ప్రభుత్వం నిశ్చయించడానికి మరో కారణం, లోగడ పోలీసు దళాలనుండి తొలగించబడిన వారికి-వారిలో చాలామంది అంధులైనందున-ఉద్యోగాలు కల్పించాలనీ అని చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారు యివాళ పత్రికా విలేకరులతో చెప్పారు.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం

(1వ పేజీ తరువాయి)

పొరబడుతున్నారనే చెప్పవలసి వుంటుందని అన్నారు. అమెరికా మొండిగా పాకిస్థానుకు సైనిక సహాయమే చేయదలిస్తే, అది అనుభవంలేని రాజనీతికి నిదర్శనం అవుతుందనీ, దూరప్రాచ్యంలో అమెరికా రాజనీతి భగ్నమయిందనీ అయన పొద్దుపరిచారు. కమ్యూనిజాన్ని ప్రతిఘటించే ఉద్దేశంతో ప్రతిచోటా ఆయుధాలను అమెరికా సమకూరిస్తున్నదనీ, కాని చైనాలో అ ఉద్దేశం నెరవేరలేదనీ అన్నారు. పరిశ్రమలనుకూడా పక్కపక్కనే అభివృద్ధి చేయడం కాకుండా ఆయుధాలను సమకూరించుటకు పాకిస్థాన్‌కే పోనిచ్చినట్లయి అయన అన్నారు.

అమెరికా ప్రజాభ్యుదయానికి అండ అని చెప్పేమాటలను తొలగించాలని మంగీలాల్ జాన్ (మధ్యభారత్) గారు మాట్లాడారు.

ఇట్లాగే మరికొందరు తిర్యాపోట్లాన్ని బలపరుస్తూ మాట్లాడారు.

మొరార్జీ దేశాయ్ (బొం) గారు చర్చను ముగిస్తూ తీర్మానంలో గట్టి మాటలు లేవన్న విమర్శలకు జవాబిచ్చారు. తీర్మానంలో గట్టిమాటలు లేకపోయినంత మాత్రాన తీర్మానం బలహీనం కాదని అన్నారు.

సైనికశిక్షణకు నిరాకరణ

ప్రధాని నెహ్రూ చర్చకు జవాబిస్తూ ప్రజలకు సైనికశిక్షణ నివ్వాలన్న ప్రతిపాదనను నిరాకరించారు. సైనికశిక్షణ కాలాన్ని వారికి టెరిటోరియల్ ఆర్మీ, ఆక్సిలరీ టెరిటోరియల్ ఆర్మీ, నేవల్ కాడెట్ కోర్ మొదలైనవాటిల్లో కావలసినంత అవక

తెనాలికి విజయంచేసిన సందర్భంలో గవర్నరు శ్రీ త్రివేదీకి పురపాలక సంఘంవారు పౌరసన్మానం జరిపారు. సంఘాధ్యక్షులు నన్నపనేని వెంకటరావుగారు సంఘంతరఫున సన్మానపత్రం సమర్పించారు.



గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో కెమికల్ కాడెట్ దళంవారు సమర్పించిన గౌరవాభివందన విద్యా హాన్ని గవర్నరు శ్రీ త్రివేదీ స్వీకరిస్తున్న దృశ్యం.



గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల వార్షికోత్సవం సందర్భంలో గవర్నరు శ్రీ త్రివేదీ ప్రసంగం వినుటకై చేరిన బందలాదిమంది విద్యార్థులు.

ఉరవకొండకు విద్యుచ్ఛక్తి సరఫరా

పబ్లిక్ వర్క్స్ మంత్రికి శ్రీ సందానారాయణప్పగారి విజ్ఞప్తి

ఉరవకొండ, జనవరి 20: గుంతకల్లు నుండి ఉరవకొండకు త్వరలో విద్యుచ్ఛక్తి సరఫరాను చేయించవలసిందిగా శ్రీ సందానారాయణప్ప ఎం. ఎల్. ఎ. గారు యిటీవల గౌ॥ శ్రీ పబ్లిక్ వర్క్స్ శాఖామాత్యులను కలుసుకొని విజ్ఞప్తి సమర్పించారు. అందులో యిలా ఉన్నది.

"నేను ఉరవకొండ గ్రామము తంగాయతీబోర్డు ప్రెసిడెంటుగా వున్న కాలమందు మా గ్రామము విద్యుచ్ఛక్తికై ప్రభుత్వముతాను వాలుకు లక్షిలదైన అయిదు వేల రూపాయిలు గ్రాంటు మంజూరు చేశారు. 1952 సంవత్సరమున మార్గములో వున్న కొన కొండ - మేజరు పంచాయితీ బోర్డుకు విద్యుచ్ఛక్తి సరఫరా చేశారు. అక్కడ నుండి మా గ్రామముకు 16 మైళ్లు దూరము మాత్రమే. పనిక్కూడ అయినది, పని ప్రారంభించు సమయములో మా దురదృష్టవశాత్తుచే నిలిచిపోయినది. మరల పని త్వరగా ప్రారంభింపుటకు తగిన విధముగా సహాయము చేయవలెనని" మంత్రిగారు యీ విజ్ఞప్తి సౌకర్యముగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా తిరిగి పని ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయుబడునని చెప్పినట్లు తెలిసినది.

దేవస్థానం సత్రంనుంచి కొండకుపోయే రోడ్డు

దేవస్థానంవారికి స్వాధీన పరచుటకు కౌన్సిల్ నిర్ణయం

తిరుపతి, జనవరి 18: పట్టణ పురపాలక సంఘంవారు యీనెల 11 వ తేదీ యస్. గురవారెడ్డి అధ్యక్షతన సమావేశమై తిరుమలై తిరుపతి దేవస్థాన సత్రంనుంచి తిరుపతి కొండ క్రిందుభాగం 'అలిపిరి' వరకు పోయే రోడ్డును నిర్వహించుటకుగాను ఆ రోడ్డును దేవస్థానం వారి కోరికపై వారికి స్వాధీనపరచాలని నిర్ణయించారు. ఈ రోడ్డుపై రాకపోకల వత్తిడివలన తరచు మరమ్మత్తులు అవసరమైనవి. ఏదైనా కొంత మొత్తం దీనికి క్రింద చెల్లించమని అడగ్గా దేవస్థానంవారు ఆ రోడ్డు తాము నిర్వహిస్తామని చెప్పారు.

దీనివలన కౌన్సిలకు కొంత ఖర్చు కూడా తగ్గగలదు.

ఒచ్చేనెలలో గవర్నరుగారు యిరవటకు రానున్నందున రోడ మరమ్మతులకు 2 వేల రూ. లు కౌన్సిల్ వారు మంజూరు చేశారు. (స్వ వి.)

సాంఘిక సాంస్కృతిక సంస్థ

మద్రాసు, జనవరి 22: సాంఘిక సాంస్కృతికసంస్థ మంగళంపేట హైరోడ్డు నెం 18 గృహంలో యుగోపాక్ రాయబారి (ఢిల్లీ) 24 వ తేదీ సాయంత్రం 4 గంటలకు మాట్లాడతారని శ్రీమతి కమలా అప్పారావుగారు తెలియజేశారు.

సంతనూతలపాడు ఫిర్కా వ్యవసాయకూలీసభ

ఒంగోలు, జనవరి 19: సంతనూతలపాడు ఫిర్కా వ్యవసాయ కూలీ కాంగ్రెసుసభ ఎండ్యూరులో క్రితం వారం జరిగింది. శ్రీ వి. కోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

సభా ప్రారంభమునకు ముందు రావూరి రత్నంగారు జెండా ఎగురవేశారు. ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ అరటి, కోటయ్యగారు, సభికులకు స్వాగతమిచ్చారు. కార్యదర్శి దాసరి వెంకటేశ్వరరావుగారు సభను ప్రారంభిస్తూ "వ్యవసాయకూలీల ఆర్థికస్థితిలో అభివృద్ధిజరగనిదే దేశానికి ప్రయోజనం లేదన్నారు. అధ్యక్షులు కోటేశ్వరరావుగారు కూలీల కనీసకూలి నిర్ణయించాలన్నారు. శ్రీ విగవరపు సీతారామయ్యగారు, వ్యవసాయ కూలీల కమ్యూనిస్టు ప్రచారానికి మోసపోరాదని హెచ్చరించారు. శ్రీయుతులు చావలి కోటయ్య, దాసరి నారాయణ, గాలం రాఘవయ్య చిట్టిమళ్ళ వీరాస్వామి రావూరి రత్నం, సుబ్బారావు, వావూరి వెంకటస్వామి, చినగి వీరాస్వామి, వీరపల్లి కోటిలింగం, వి. మూలకొండయ్యగారలు సభలో పాల్గొన్నారు.

వ్యవసాయకూలీలు పాలు చేసుకొంటున్న భూములకు ఉచితంగా పట్టాలివ్వాలని కోరుతూ తీర్మానించారు. ఒంగోలు ముఖ్యపట్టణంగా కొట్టూరు, గుంటూరుజిల్లాల మెట్ట తాలూకాలతో ప్రత్యేకం జిల్లా యేర్పాటు చేయాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

కార్మిక సలహాసంస్థలు స్థాపించాలి

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ సూచన

విజయవాడ, జనవరి 19. రాష్ట్ర కార్మిక సలహాసంస్థను, జిల్లా కార్మిక సలహాసంస్థను, అక్కడక్కడ రవాణాసంస్థలను స్థాపించాలనీ వీటిల్లో ఐ. యన్. టి. యు సి కార్యకర్తలకు తగిన ప్రాతినిధ్యమివ్వాలనీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ మొన్న యిటల శ్రీ గౌతులచ్చన్నగారి అధ్యక్షతన సమావేశమైన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ కార్యవర్గం తీర్మానించింది. శ్రీయుతులు పయ్యావుల అప్పలస్వామి, బిసెట్టి అప్పారావు శ్రీ పత్యినారాయణ, యం. వి. పోతు సుందరం, ఆర్. నరసింగరావు, బి. వి. సుబ్బారావు, ఆముదాల అప్పలస్వామి, బొల్లి భీమేశ్వరరావు, అల్లం మాణిక్యాలరావు, కొమ్మన సత్యం, కట్టూరి ధర్మారావు, అంబటి నారాయణగారు యితర అనుబంధ యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులు హాజరైనారు. ఆంధ్రలోని కార్మికసమస్యలపై చర్చజరిగింది.

అప్రెంటీసు ట్రేబ్యునల్సును రద్దుచేసి జిల్లా కార్మిక న్యాయస్థానాలను వేలకొద్దులని కార్యవర్గం మరొక తీర్మానంచేసింది. ఆంధ్రలోని కార్మిక సమస్యలపై నివేదిక సమర్పించి అనుబంధ యూనియన్ల యిబ్బందులనురించి ప్రభుత్వంతో సంప్రతించటానికి శ్రీ గౌతులచ్చన్నగారి నాయకత్వాన శ్రీయుతులు యం. వి. పోతుసుందరం, వి. వి. సుబ్బారావు, కె. పత్యినారాయణ, పయ్యావుల అప్పలస్వామి, బొల్లి భీమేశ్వరరావుగార్లు సభ్యులుగా ఒక కమిటీ నియమించారు.

ఆంధ్రశాఖవార్షిక సమావేశం విజయవాడలో మార్చి మొదటివారంలోను, కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 7 వ తారీకున సమావేశ ఆహ్వానసంఘ సమావేశంకూడ ఆ రోజే జరపవలసినదని నిర్ణయించారు.

ఆంధ్రశాఖకు జనవరి ఆఖరులోగా యూనియన్లను అర్హతపెంచి అనుబంధింపజేయుటకు దిగువవారిని నియమించారు

శ్రీయుతులు పయ్యావుల అప్పలస్వామి, ఆర్. నరసింగరావుగార్లు (కృష్ణా) యం. వెంకటయ్య (కర్నూలు) కె. సత్యినారాయణ, రామారావుగార్లు (ప. గో.) యం. వి. పోతుసుందరం, వి. వి. సుబ్బారావు (తూ. గో.) వి. జి యం ఎ. నరసింగరావు, బి. అప్పారావుగార్లు (విశాఖ, శ్రీకాకుళం) పిరంతా తమవి నివేదికలను కార్యదర్శి పేర అవసరమైతే యీ నెలాఖరులోగా పంపాలి.

కెన్యాలో శ్వేతజాతి పోలీసుల ఘోర చర్యలు

నకౌరు, జనవరి 20: తాము వేసిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనందుకు మూడుగురు వాడుమకొన్న ఒక ఆఫ్రికన్ వృద్ధుణి నిప్పులమీద నుంచి బలవంతపెట్టి చంపివేసినట్లు వేయించి బాధపెట్టిన నేరానికిగాను ఇద్దరు ఇంగ్లీషు పోలీసులను కెన్యాలో పెడు విచారణకు నిలబెట్టారు.

ఇందులో ఒకడు పైథేల్ జాన్ సాయర్. వయస్సు 31 ఏండ్లు, రెండో వాడు బాయిచ్చా రైస్ ఫెరియా వయస్సు 29 ఏండ్లు. ఈ ఇద్దరు తాము తమిమీద ఆరోపించిన ఈ నేరాలను చేయలేదని కోర్టువారికి చెప్పుకున్నారు.

పిరిద్దరు ఇట్లు ఆఫ్రికన్ వృద్ధుణి చేయించడమేగాక, ఇంకా ఆఫ్రికన్ సమస్యట్లు కొట్టి, బడితిగుణ్ణిచేశారు. ఫరయా పోలీసు సేవకుడు కొంతమంది ఆఫ్రికన్లను పిలిపించి వాళ్లనుపట్టుకు కొట్టించాడు ఈ నేరాలు గూడా తాము చేయలేదని వీళ్లన్నారు.

ఇద్దరు ఆఫ్రికన్ల హత్య

పోలీసులబలయామ్నరచి తిప్పించుచు పోతున్నారని విమర్శపెట్టి సైరోబీలో తెలుపోలీసులు కిడు ఇద్దరు ఆఫ్రికన్లను, ఒక స్త్రీని, ఒకపురుషుణి కాల్చి చంపారు మరో ముగ్గురిని తీవ్రంగా గాయపరిచారు.

హోటలు యజమాని అఘాయిత్యం

సైరోబీలో ఒక తెలుపోటలు యజమాని, తన హోటలుకు వచ్చిన ఆఫ్రికన్లు దొంగతనం చెయ్యడానికి వచ్చారని, వారిలో ఒకణ్ణి కాల్చి చంపాడు.

వ్యాసరచనలో విద్యార్థులకు బహుమతులు

మద్రాసు, జనవరి 22:

పద్మయప్పన్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థి ఆర్. రాధాకృష్ణన్ ప్రథమ బహుమతి, లయోలా కళాశాల విద్యార్థి ఎన్ విశ్వనాథం (IV బి ఎస్ సి) రెండవ బహుమతి "నూనెలపై కమ్యూనిజాన్ని తిరస్కరించింది" అనే వ్యాసరచనలో పొందినారని ప్రజాస్వామ్య పరిశోధన సంస్థ కార్యదర్శి తెలియచేస్తున్నారు.

కడప జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు

కేంద్రానికి శిఫార్సు చేయుటకు ఆంధ్రప్రభుత్వ సంకల్పం

కడప జనవరి 20: ఈ జిల్లాలో, కొన్ని మధ్యరకం ప్రాజెక్టులను, చిన్న ప్రాజెక్టులను, కేంద్రప్రభుత్వానికి శిఫార్సు చేసి, ఆ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని అర్థించుటకు ఆంధ్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసన్నది.

మధ్యరకం ప్రాజెక్టులలో పింఛ, కంచాలమ్మగండి, పాపాగ్ని ప్రాజెక్టులు (రాయచోటి తాలూకా) దిగువ పగిలేరు ప్రాజెక్టు (బద్వేలు తాలూకా) లు శిఫార్సు చేయుబడవచ్చునని విన్పిస్తున్నది.

రాయచోటి తాలూకా ఇరిగేషన్ మహాసభ ఫిబ్రవరి మొదటి వారంలో జరుపుటకు యేర్పాటైంది. ఈ మహాసభ ప్రారంభకులుగా పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారిని ఆహ్వానించారు. (స్వ వి.)

కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశం

శ్రీ దేశముఖ్ సమీక్ష

మద్రాసు, జనవరి 22 "సిడ్నీలో జరిగిన కామన్వెల్తు ఆర్థికమంత్రుల సమావేశము చాలా జయప్రదముగా ముగిసినది. భవిష్యత్తుకు మంచి ఆశాజనకముగా ఉన్నది. ఆశోబరులో మళ్లీ సమావేశమై పరిస్థితిని పునర్విమర్శ చేయాలనుకున్నాము" అని భారతప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ గారు నిన్న పాయంత్రం సిడ్నీ సమావేశమును గూర్చి ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియచేశారు వారు ఇట్లా అన్నారు "మనకు ప్రధానమైనవిద్యాయిలు కొన్ని జరిగాయి. ఇంతవరకు జరిగిన పురోగమనాన్ని పరిశీలించాము 'తీవ్రమైన వ్యాపారమాంద్యం మేమి కలుగదని అభిప్రాయం ఏర్పడింది. మన అభ్యుదయ కార్యక్రమాన్ని కొనసాగించడానికి నిశ్చయించాము ప్రపంచ వ్యాపారాభివృద్ధికి అంతా దోహదంచేయాలి. స్టర్లింగ్ అనుబంధ ప్రాంతాలన్నీ అభ్యుదయ కార్యక్రమాలను కొనసాగిస్తూ పోతూఉంటే వర్తక వాణిజ్యాలు వృద్ధిలోకి అందరికీ ప్రయోజనకరం అవుతుంది. రండెల్స్ కమిషనువారి నిర్ణయం ఇంకా బయటకు రాలేదు అని వచ్చేవరకు కొన్ని విషయాలు చర్చించడానికి వలనుపడదు.

"మన పంచవర్షప్రణాళిక యథాప్రకారంగా కొనసాగిస్తాము. ఇంతవరకు చాలా అభివృద్ధి జరిగినదని అంగీకరించాము. కేంద్ర బంగారు, డాలరు రిజర్వు నిధి వృద్ధిఅయినది వచ్చే సంవత్సరానికి భవిష్యత్తు ఆశాజనకంగా బాగానే ఉన్నది ఒక వేళ ఏదైనా మాంద్యం ప్రవేశించినా అది తాత్కాలికము, కొద్దికాలం ఉండేదిగా నేనుకున్నాము. అది మన అభ్యుదయ ప్రణాళికకు అడ్డంరావలసిన పనిలేదు. కామన్వెల్తు దేశాలు ఉన్నదానిలో సర్దుకొని, దేనికి భంగం లేకుండా వ్యవహరించాలనుకున్నాము"

ఆంధ్రరాష్ట్ర ఆర్థికమంత్రి ఇక్కడకు రావడంలేదని, తాము వీలుచూసుకొని కర్నూలువెళ్లి ఆంధ్రప్రభుత్వ ప్రతినిధులతో చర్చించగలమని శ్రీ దేశముఖ్ ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

దేశముఖ్ దంపతులు

మద్రాసు, జనవరి 22: భారతప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ ఎతీ ఏపేతింగా మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారిని త్యాగరాయ నగరంలో మాచి గంటపైగా మాట్లాడారు.

హైదరాబాదులో బంగారు, బొగ్గు పంటలు

డిసెంబరు నెల లెక్కలు

సికింద్రాబాదు, జనవరి 21: హైదరాబాదు సంస్థానంలోని బంగారం గనులలో గత డిసెంబరులో ఉత్పత్తి అయిన బంగారం 879 28 ఔన్సులు. అదే డిసెంబరులోనే సంస్థానంలోని వివిధ బొగ్గుగనుల నుంచి తీసిన బొగ్గు 1,30,459 టన్నులు.

సమితి సభికు భారత ప్రతినిధి

సికింద్రాబాదు, జనవరి 21: సమితి సర్వసభ్య సమావేశాలకు భారతదేశపు ప్రత్యామ్నాయ ప్రతినిధిగా ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి పాదతాలీఖాన్ గారు నామినేటు చేయబడినారు, ఆయన న్యూయార్కుకు ఈనెల ఆఖరు వారంలో వెళ్ళనున్నారు.

కడప మున్సిపల్ బడ్జెటు ఆమోదం

తమ సూచన త్రోసి పుచ్చినందుకు ప్రతిపక్షం వాకౌట్

కడప జనవరి 20: పట్టణ పురపాలక సంఘంవారు మొన్న మహమ్మద్ రహీంతుల్లాగారి అధ్యక్షతన సమావేశమై తీవ్రచర్చల అనంతరం కమిషనరు శ్రీ పీతారామయ్యగారు సమర్పించిన 1953-54 సవరింపబడిన బడ్జెటును, 1954-55 బడ్జెటు అంచనాలను కొన్ని మార్పులతో ఆమోదించారు.

శిథిలావస్థలో వున్న బ్రాంచిమధ్యమిక పాఠశాల భవనం మరమ్మత్తుకు అవకాశం కల్పించబడవలెనని కమిషనరుగారు విచారం వెలిబుచ్చారు. పాఠశాలకేవా స్కూలుకు తగినటుగా వుండజాలదని తిమ్మ అభిప్రాయం వెలిబుచ్చారు. ఆటవీ శాఖవారి కప్పగించి మున్సిపల్ భవనానికి ఆ స్కూలును మార్చడం తప్ప మరోమార్గం లేదని సూచించారు. ఆటవీశాఖవారి చేతి ఖాళీచేయించాలని కూడా కోరారు. ఒప్పందం గడువు 1955 జూన్ తో పూర్తి అగుతుంది.

"జనరల్ అకౌంట్ల క్రింద ప్రారంభ నిల్వ రు 72,023/-లు, మొత్తం రాబడి రు 95,600 లు. ఖర్చు రు 4,40,850లు. పద్దు రు 26772ల అదనపు నిల్వతో ముగియగలదని భావించబడినది.

బడ్జెటు అంచనాలలో ఆరోగ్య అకౌంట్సు శాఖలో అదనపుసిబ్బందికి అవకాశం కలదు దుమ్ముకొరకని తోడుగా మార్చుటకు పెట్టుబడి ఖర్చు పద్దు క్రింద రు 68 వేలు మంజూరైనవి.

వీధి దీపాలు అభివృద్ధి పరచాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. తెల్లవార్లు పొద్దుమి, అమావాస్య భేదం లేకుండా వీధుల్లో విద్యుద్దీపాలు వెలిగించుటకు రు 10 వేలు అదనంగా ఖర్చుచేయాలని మున్సిపల్ యింజనీరుగారు ఛైయిర్మన్ గారి ప్రశ్నకు సమాధానమిచ్చారు. ప్రజల క్షేమందృష్ట్యా ఇదిఅవసరమని కౌన్సిల్ వుద్దేశించింది డ్రెయిన్లేజ పారుదల అభివృద్ధి అవసరమని ఛైయిర్మన్ గారు అన్నారు

ప్రతి పక్షానికి చెందిన శ్రీ యస్. శ్రీనివాసాచారి, సయ్యద్ రహీముల్లాగార్లు బడ్జెటు పరిశీలనకు ప్రత్యేక కమిటీ నియమించాలన్నారు. ప్రస్తుత బడ్జెట్ పట్ల తమ తీవ్ర అసంతృప్తిని వెల్లడించారు.

అధ్యక్షులు వారి సూచనను త్రోసిపుచ్చారు. ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించడంలో ఆలస్యమైనదన్నారు. దీనికి విరసనగా ప్రతిపక్షంవారు సభనుండి నిష్క్రమించారు.

మెజారిటీ పార్టీలోని సభ్యుల్లో కూడ అదనపు సిబ్బంది నియామకంపై అభిప్రాయభేదాలు వచ్చాయి. కమిషనరుగారు ఒక అదనపు అకౌంటెంటును నియామకం చేయాల్సి వున్నదన్నారు. ఆరోగ్యశాఖాధికారి ఒక అదనపు శానిటరీ యిన్స్పెక్టరును నియమించాలన్నారు ఛైయిర్మన్, కొందరు కౌన్సిలర్లు ఆయుర్వేద చికిత్సాలయంలో అదనంగా ఒక కంపౌండరును నియమించాలన్న మెడికల్ ఆఫీసరుగారి సూచనను బలపరిచారు

చర్చలు ప్రొద్దుపోయే వరకు జరిగాయి. శ్రీయస్ ఎ. పత్తెరుగారు తోళ్యం కల్పించుకుని ప్రతిపాదనలు సూచించమని కౌన్సిలర్లను అడగటంలో అర్థమేమిటని ప్రశ్నించారు. అకౌంటెంటుగారి సమాధానం విన్నాక, అదనపు సిబ్బంది నియామకం విషయమై పట్టుపట్టవద్దని ఛైయిర్మన్ గారిని అభ్యర్థించారు

ఒక అకౌంటెంటు, యిద్దరు జవాన్లు, ఒక శానిటరీ యిన్స్పెక్టరు, హెల్త్ఫీసులో ఒక జవాను, ఆయుర్వేద చికిత్సాలయంలో ఒక కంపౌండరు, అవకాశం కలిగించే సూచనలను తోలగించి రెండు బడ్జెటును సభవారు ఆమోదించారు. ఎలాగైనా, ఒక తుంత్రిపానిని, ఒక ఆయాను (వాగరాజు పేట కోసం సంస్కృత కేంద్రానికి) నియమించుటకు అవకాశం చూపబడినది ఇలా వాగైన మొత్తాన్ని వూడ్చు పని వారలకు సంబంధించిన వాటిని విని యోగించాలని నిర్ణయించారు. స్వ. వి.

రేడియో

ఆదివారం, జనవరి 24 తేదీ

విజయవాడ

ఉ॥ 6-55 వ్యాగతం 7 తెలుగువార్త 7-15 మద్రాసు (బి) బలె 7-30 ఉదయగానము (రి) 8 ఆంగ్లమువార్తలు

మ॥ 1 మద్రాసు బలె 1-30 మద్రాసు (ఎ) బలె 1-40 హిందీలో వా. 1 50 తెలుగువా. 4 బొమ్మరిలు.

సా॥ 5-30 త్యాగరాజ ఉత్సవము 6 గీతావళి ప్రతాపగిరిలక్ష్మి వరసింహశాస్త్రి. 6-15 భావిక ప్రకటనలు, వాతావరణం 6 20 భజన్ (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం, త్యాగరాజ చరిత్రం పారిజాత కౌలక్షేపం. 7 తెలుగువా. 7-15 త్యాగరాజ చరిత్రము (రెండవ భాగము). 7-30 సితార్, రవిశంకర్. 7-45 లయచిత్రము (రి) 8 త్యాగరాజ ఉత్సవము. 9 ఆంగ్లమువా. 9-15 త్యాగరాజ ఉత్సవం.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 వ్యాగతం. 7 వాద్యసమ్మేళనం. 7-15 తిమళిమువా 7-30 ఉదయగానము 8 ఆంగ్లమువార్తలు.

మ॥ 1 ఆర్. పాంబశివన్ (గాత్రం). 1-30 గీతి మంజరి (రి) 1-40 హిందీలో వా. 1-50 కన్నుక్కుడి వెంకట రామయ్యర్ (రి) 2 తిమళిమువా. 2-10 గాన మంజరి (రి). 2-30 గీతికా సుధ్యం. 3 పళని విజయలక్ష్మి. 4 వ్వలంత్రి తిరచే శిబం (సంగీత రూపకం-మళయాళం) 4-15 వాదనిందు (కన్నడ వాటిక) 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5.30 త్యాగరాజ ఉత్సవం. 6 ఆంగ్లమువా 6.10 ఎ అండాల్ 6-45 కొలైయార్ అన్నామలై. 7-15 తిమళిమువా. 7-30 గోపాలకృష్ణ భారతి కృతులు (రి) 7-45 ఎ. ఎస్ చెంగల్వరాయన్: వయొలిన్. 8-30 పావిత్రి శ్రీనివాసన్. 9 ఆంగ్లమువా. 9-15 మద్రాసు (బి) బలె 9 45 పాశ్చాత్య సంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 6-55 మద్రాసు (ఎ) బలె 7-0 తెలుగువా. 7-15 వి. వి. శివగోపాల్ (రి) 7-30 పిల్లల కార్యక్రమం (తిమళి) 8-0 మద్రాసు (ఎ) బలె

మ॥ 1-0 మద్రాస్ (ఎ) బలె 1-30 ఆంగ్లమువా. 1-40 గీతి కాహారం (రి) 1-50 తెలుగువా. 2.0 చేబులు నిలయ విద్వాంసుడు 2-15 ఆటవిడుపు 3-0 మద్రాసు (ఎ) బలె 4-0 వృత్తి సంగీత్ (రి) 4-15 స్కిమురజాదీ (రి) (రేడియో జాలకగీతాలు) 4-30 మద్రాసు (ఎ) బలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) బలె 6-15 వీణ వయొలిన్ (రి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం త్యాగరాజ చరిత్రం (మూరికథ) 7-0 తెలుగువా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం త్యాగరాజ చరిత్రం (రెండవభాగం) 7-30 మద్రాసు (ఎ) బలె 7-45 త్రోతిలపరిచయం 8-0 త్యాగరాజోత్సవం 9-0 మద్రాసు (ఎ) బలె 9-15 త్యాగరాజోత్సవం.

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ (రి) 7-0 తెలుగువా. 7-15 డి పార్వతి (గాత్రం) 7-45 పి హెచ్. భీమశంకరరావు ఖయాల్ 8-0 ఆంగ్లమువా. 8-15 హిందీలో వా. 8-30 గాత్ర సంగీతం 9 0 పిల్లలకార్యక్రమం 9-45 బాలబిరోదం.

మ॥ 12-30 గీత్ (రి) 12-50 మరాటీలో వా. 1-0 పి. హెచ్. భీమశంకరరావు ఖయాల్ 1-20 రామజాపము 1-40 ప్రబోధ గీత వి. 1-50 తెలుగువా వార్తలు.

సా॥ 5-30 పి. హెచ్. భీమశంకరరావు ఖయాల్ 6.0 మరాటీలో కార్యక్రమం 6-30 ఘజల్ (రి) 6-40 భావిక ప్రకటనలు 6.45 గ్రామసీమ మయవధి పురాణం 7.0 తెలుగువా. 7-15 గ్రామసీమ గీతావళి వి రామమూర్తి 7 45 కన్నడమువా. పేఛలే పాల్ పర్ ఎక్ బజర్ (ఉర్దూ ప్రసంగం) 8 15 డి. పార్వతి (గాత్రం) 9 0 ఆంగ్లమువా. 9.15 ఉర్దూలో వా. 8 30 గాత్రసంగీతం.

1954-55కు గుంటూరు, లాం పి. ఓ లైవ్‌స్టాక్ రిపర్స్టీ స్టేషనుకు అవసరమైన పశుగ్రాసము సప్లయి చేయుటకు టెండర్లు.

1.4-1954 నుండి 31-3-1955 వరకు 12 నెలలకు గుంటూరు, లాం పి. ఓ. లైవ్‌స్టాక్ రిపర్స్టీ స్టేషన్ పందులి పశువులకు అవసరమైన తవుడు, గోధుమ పొట్టు, పెరుశెనగ పిండి, పత్తి గింజలు, ఉలవలు, పప్పుపొట్టు వగైరా పశుగ్రాసము సప్లయి చేయుటకు సీలు చేసిన టెండర్లు, 12-2-1954 తేదీ ఉ॥ 8 గంటలవరకు, సూపరింటెండెంటు, లైవ్‌స్టాక్ రిపర్స్టీ స్టేషన్, లాం పోస్టు గుంటూరి వారిచే కోరబడుచున్నవి.

రెండు (2) ఫారములు కల టెండరు ఒకటికి రు 5-1-8 చెల్లించి, కావలసిన పరిమాణముల షెడ్యూలు, టెండరు మరతులతోటి గల టెండరు ఫారములు సూపరింటెండెంటు, లైవ్‌స్టాకు రిపర్స్టీ స్టేషను, లాం పి. ఓ. వారిచ్చు పొందవచ్చును. టెండరు ఫారములు యితరులకు మార్చరూడదు. పైన వివరించిన పశుగ్రాసములో వర్తకము చేయు లైసెన్సు పొందియున్న వారి టెండర్లు పంపుకొనవలెను

సూపరింటెండెంటు,

లైవ్‌స్టాక్ రిపర్స్టీ స్టేషన్, లాం పోస్టు, 4-1-54. గుంటూరు

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

(స్థాపితము: 1923)

ప్రధాన కార్యాలయం: మచిలీపట్టణం

సీజను డిపాజిట్లు

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీలయందును సీజను డిపాజిట్లు 30-6-54 తేదీతో గుజస్తు యగునట్లు ఈ దిగువ నుదహరించిన వడ్డీరేట్లకు 3 నుండి 5 మాసముల పరిమితికితీసుకోబడును

1 రు 1 000/-లు. అపైమొత్తములకు మాటికి సంకు రు 3 చొప్పున

2 రు. 5,000/-లు.అపైమొత్తములకు మాటికి సంకు రు 3-4-0 చొప్పున

3 రు 10,000/-లుఅపైమొత్తములకుమాటికి సంకు రు 3-8-0 చొప్పున

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి, ఎం. ఏ., బి ఏ. ఐ ఐ బి.,

జనరల్ మేనేజరు.

నేడే చూడండి

సారథి చిత్రం...

అంతా మనవాళ్లే!

M.S. PRASAD

ది ఈస్ట్రన్ షిపింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.

మేనేజింగ్ ఏజెంట్లు:

ది సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్.

మదరాసు - వాగవట్టుం / స్ట్రాయిట్సు

యస్. యస్. "జలగోపాల్"

ఇవుడు మద్రాసునుండి 25-1-54 న వాగవట్టుమునుండి 26-1-54 న ప్రయాణమగును. మద్రాసులో 25-1-54 మ॥ 2 గంటలకు ఓడ ఎక్కవలెను. ప్రయాణము రోజున సరకులు అంగీకరింపబడవు.

ఏజెంట్లు:

కె. పి. వి. షేక్ మహమ్మద్ కాతర్ & కంపెనీ,

41, లింగి చెట్టి వీధి, మద్రాసు-1. పోన్: 4972/3 తంతి "EASTSHIPCO"

వేందరశాల, వాగవట్టుం. పోన్: 72. తంతి "EASTSHIPCO"

"రాజా మార్కు" యలహంక, పెంకుటిండ్లు

* అందమైనవి * సరసమైనవి * అధిక మన్నికగలవి

ఏజెంట్లు కావలెను. పెంకులు వాడువారు, విక్రయించువారు వివరములకు దరఖాస్తు చేయండి.

RAJA MARK

దిస్టాండర్డ్ బ్రిక్ & టైల్ కం (యలహంక) లి.,

ఫ్యాక్టరీ, యలహంక & తుంకూరు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., Madras.